
నిశ్శబ్దం మరియు ఏకాంతం అనే వి వ్యక్తిగత వికాసానికి, ఆత్మ- న వీకరణకు శక్తివంతమైన సాధ నా లు. ప్రపంచంలోని అనేక గొప్ప ర చనలు ఏకాంతం నుండే ఉ ద్భ వించాయి. మీ కలలు భగ్నమైనా సరే, ఆశ ను వదులుకోవద్దు! విశ్వాసం ఉ ంచండి; జీవితంలోని ప్రతి అ నుభవం ఎప్పుడూ ఏదో ఒక మం చిని తీసుకువస్తుందని గుర్తుం చుకోండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 265 | సోమవారం | 27 జులై 2026 | పేజీలు : 04 వెల ₹5




# చట్టసభల్లో యువతకు చోటు

## మహిళ, డీలిమిటేషన్‌తో పాటు యువతరం బిల్లు తీసుకురండి

- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన
- దేశ భవితను నిర్ణయించాలనుకుంటున్నారు
- చట్టసభలకు పోటీ వయసును 21 ఏళ్లకు
- తగ్గించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేస్తాం
- కేవలం నినాదాలతో దేశం అభివృద్ధి చెందదు
- ప్రతిపక్షాలు, ప్రజల మాటను వినాలి
- అలా చేయకనే 56 అంగుళాల ఛాతీ
- యువత ముందు తలవంచాల్సి వచ్చింది
- జాతీయ మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్

02

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దేశంలో అసెంబ్లీలు, లోక్‌సభకు పోటీచేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని.. ప్రస్తుత మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులోనే ఈ అంశాన్నీ చేర్చాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. ఇప్పుడు 21 ఏళ్ల యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అవుతున్నారని, పెద్ద కంపెనీలనూ నడుపుతున్నారని గుర్తు చేశారు. వారికి రాజకీయాల్లో ఎందుకు అవకాశం ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు, పునర్విభజన, పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించడం.. ఈ నాలుగు అంశాలనూ ఒకే బిల్లులో చేర్చి పార్లమెంటులో సమగ్ర చర్చ చేపట్టాలని ప్రధాని మోదీని కోరారు. లేదా సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి, ఈ అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలు

మిగతా 2 లో

## తొలిసారి ఈపీసీ విధానంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఇందిరమ్మ ఇళ్లకు టెండర్లు


7,340 ఎల్ఐజీ ఫ్లాట్ల నిర్మాణానికి ఆహ్వానం

# చట్టం కఠినతరం

## పరీక్షావిధానంలో అత్యున్నత స్థా యి ప్రత్యేకబృందం

### నందన్ నిలేకణి నేతృత్వంలో ఏర్పాటు.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన

### టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు



పదేపదే ప్రశ్నపత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వంలో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు.

03

## స్వదేశీ సాంకేతికతతో స్వయం సమృద్ధి

- రక్షణ ఉత్పత్తులపై పెరుగుతున్న విశ్వాసం
- స్వదేశీ సాంకేతికతతో స్వయంసమృద్ధి సాధిద్దాం
- వోకల్ ఫర్ లోకల్ బలోపేతం చేద్దాం
- రూ.12 వేల కోట్లకు ఖాదీ విక్రయాలు
- వినాయక చవితికి మట్టి గణేశుడిని పూజిద్దాం
- అది ప్రకృతిని పూజించడంతో సమానం
- తల్లిదండ్రులు మన తొలి గురువులు
- వర్ధంతి వేళ అబ్దుల్ కలాంను స్మరించుకుందాం
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు

అన్నిరంగాల్లోనూ ముఖ్యంగా రక్షణ రంగానికి సంబంధించిన ఉత్పత్తుల విషయంలో యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం మన్ కీ బాత్ 136 వ భాగంలో ప్రసంగిస్తూ భార త్ సాంకేతికత పట్ల ప్రపంచానికి విశ్వాసం నెలకొందని తెలిపారు.



04

# భగ్గుమన్న సౌదీ శుద్ధికేంద్రం

## క్షిపణులు, డ్రోన్లతో హౌతీల దాడి

- అరామ్కో చమురు సౌకర్యాలపై ఎటాక్
- యాన్బు, జీజాన్ నగరాల్లో మంటలు
- అరామ్కో నుంచి దట్టమైన పొగలు
- సౌదీ దాడికి ప్రతిగా దాడి "
- ఎర్ర సముద్రంలో సౌదీ నౌకల దిగ్బంధనం
- హౌతీ మిలటరీ ప్రతినిధి ప్రకటన
- ఎదురుదాడికి దిగుతాం.. సౌదీ అరేబియా వార్నింగ్

సౌదీ అరేబియాపైకి హౌతీ తిరుగుబాటు దళాలు దండెత్తాయి. యెడెన్లోని ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటు దళాలు సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేశాయి. యాన్బు జీజాన్ నగరాల్లోని ఆరామ్కో చమురు సౌకర్యాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినట్లు హౌతీ మిలటరీ ప్రతినిధి తెలిపారు.

# సర్కార్ ఏమోకానీ సర్కస్ మాత్రం నడుపుతున్నారు



- రాష్ట్రంలో రానున్నది రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ ఉద్యమం: కేటీఆర్
- వచ్చేది బీఆర్ఎస్సే.. ముఖ్యమంత్రి కేసీఆరే
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయిండ్రు
- రేవంత్‌కు కర్రు కాల్చి వాత పెట్టుడు ఖాయం
- బీజేపీతో బీఆర్ఎస్‌కు అండర్ స్టాండింగ్ లేదు
- తెలంగాణ రాష్ట్రంలో అసలు బీజేపీయే లేదు
- హైడ్రా అనేది సర్కార్ విధ్వంసకర ఆలోచన
- కాంగ్రెస్ నేతలకు అదొక బ్లాక్ మెయిల్ టూల్
- బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు

రాష్ట్రంలో 'ట్రిపుల్ ఆర్' ఉద్యమం రాబోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. ఆయన ఆదివారం ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులతో పాటు పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. రేవంత్‌సర్కార్ తీరు, బీజేపీ, హైడ్రా, గత ఎన్నికల్లో ఓటమి.. తదితర అంశాలపై ఆయన స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో నడుస్తున్నది సర్కార్ కాదని.. సర్కస్ నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నేతృత్వంలోని సర్కారేనని ధీమా వ్యక్తంచేశారు.

03



# అపస్మారక స్థితిలో బీఆర్ఎస్ సీనియర్ నేత

- ప్రత్యేక పరిస్థితుల్లో తొమ్మిది సార్లు సీపీఆర్
- హుటాహుటిన హనుమకొండకు కేటీఆర్, హరీశ్
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబీకులకు భరోసా
- పెద్ది చికిత్సపై అనుక్షణం వైద్యులతో సంప్రదింపులు
- డీజీపీ, సీపీలతో మాట్లాడి గ్రీన్ చానల్ ఏర్పాటు
- గంట 40 నిమిషాల్లో సికింద్రాబాద్ యశోదకు..

# చట్టసభల్లో యువతకు చోటు

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని.. నిపుణులు, సంబంధిత వర్గాలతోనూ చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ మీడియాతో మాట్లాడారు. దేశంలోని యువశక్తి ముందు 56 అంగుళాల ఛాతీ కూడా తలవంచాల్సి వచ్చిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్లచట్టాలను ప్రతిపక్షాలు తప్పుబట్టినా మోదీ వినలేదని.. ఆ చట్టాలను వెనక్కి తీసుకోవడమే కాకుండా రైతులకు క్షమాపణలు కూడా చెప్పాల్సి వస్తుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ చెప్పారని గుర్తు చేశారు. తర్వాత రైతుల పోరాటంతో మోదీ సర్కారు సాగు చట్టాలను వెనక్కి తీసుకుని, రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆ తర్వాతైనా ప్రతిపక్షాలకు మోదీ కొంత గౌరవం ఇస్తారని, పార్లమెంట్‌లో చర్చకు అవకాశం కల్పిస్తారని భావించామని.. కానీ వారి వైఖరి మారలేదని చెప్పారు. అనేక ప్రవేశ, నియామక పరీక్షల నిర్వహణలో కేంద్రం పూర్తిగా విఫలమైందని.. ప్రతిపక్షాల సూచనలు, హెచ్చరికలను పట్టించుకోలేదని మండిపడ్డారు. పైగా ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, ఒత్తిడి తేవడం కొనసాగించిందని మండిపడ్డారు. ఇప్పుడు దేశ యువత గల్లీ నుంచి పార్లమెంటు వరకు బలాన్ని చూపడంతో 56 అంగుళాల ఛాతీ నిలబడలేక పోయిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రతిపక్షాలు, మిత్రపక్షాల సూచనలు పట్టించుకోకుంటే యువత వీధుల్లోకి వచ్చేస్తుందని, ప్రభుత్వానికి ప్రజలు ఎదురుతిరుగుతారని మోదీ సర్కారుకు ఇప్పుడు అర్థమైందని పేర్కొన్నారు. కేవలం వికసిత్ భారత్, సబ్‌కా సాథ్– సబ్‌కా వికాస్ వంటి నినాదాలతోనే దేశ అభివృద్ధి జరగదని.. యువశక్తిని సరైన దిశలో నడిపించి, దేశ భవిష్యత్తును నిర్మించాలని స్పష్టం చేశారు.



### మార్పు రావాలి..

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అప్పటి పరిస్థితులను బట్టి శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లు, శాసనమండలి, రాజ్యసభకు 30 ఏళ్లను కనీస వయసుగా నిర్ణయించారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని.. అందరికీ విద్య అందుబాటులోకి వచ్చిందని, ప్రజల్లో అవగాహనా శక్తి పెరిగిందని చెప్పారు. మన యువత ప్రతి నిమిషం కొత్త విషయాలు నేర్చుకుంటూ ప్రపంచాన్ని గమనిస్తోందని, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. "ఇప్పుడు 21 ఏళ్ల వయసున్న యువత ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అవుతున్నారు. యూనికార్న్ కంపెనీలు స్థాపిస్తున్నారు. ఫార్చ్యూన్-500 కంపెనీలకు సీఈఓలుగా బాధ్యతలు చేపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభ, జ్ఞానం, సామర్థ్యాన్ని నిరూపిస్తున్నారు. అలాంటి యువతకు రాజకీయాల్లో నాయకత్వం వహించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? కాలానుగుణంగా చట్టాలను మార్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు రోడ్లపై పోరాటం చేసిన యువత.. ఇకపై పార్లమెంట్‌లోకి వచ్చి దేశ భవిష్యత్తును నిర్ణయించాలనుకుంటోంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాదొక సూచన. ఈ అంశంపై లోతుగా ఆలోచించండి. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టం చేయండి" అని ప్రధాని మోదీని సీఎం రేవంత్ కోరారు. యువతను రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తే.. దేశ భవిష్యత్తు మారుతుందని, ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ఎదుగుతుందని చెప్పారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన సమయం వచ్చిందని తాను భావిస్తున్నానన్నారు.

### అసెంబ్లీలో చర్చించి.. తీర్మానం చేస్తాం

లోక్‌సభ, శాసనసభలకు పోటీచేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించే అంశంపైన సమగ్రంగా చర్చించేందుకు ఆగస్టులో రాష్ట్ర శాసనసభ, మండలి సమావేశాలను ఏర్పాటు చేస్తామని రేవంత్ చెప్పారు. ప్రతిపక్షాల అభిప్రాయం కూడా తీసుకుంటామని తెలిపారు. పోటీ కనీస వయసును శాసనసభ, లోక్‌సభలకు 21 ఏళ్లకు, శాసనమండలి, రాజ్యసభలకు 25 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేస్తామని.. దేశానికి ఒక సందేశం ఇస్తామని వెల్లడించారు.

### ప్రజల మాట వినాల్సిన సమయం వచ్చింది

బీజేపీ ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తే.. దేశాన్నే విమర్శిస్తున్నారంటూ, అర్బన్ నక్సల్స్, విదేశీ శక్తుల హస్తం ఉందంటూ ఆరోపణలు చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. మన్ కీ బాత్ పేరుతో రేడియోలో మాట్లాడటం కాదు.. ఇప్పుడు ప్రధాని మోదీ ప్రజల మాట వినాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కూడా 'జై జవాన్–జై కిసాన్' నినాదానికి 'జై యువత'ను కూడా జోడించాల్సిన సమయం వచ్చిందన్నారు.

# అన్యాయం ఎక్కడున్నా సీజేపీ పోరాటం

## మోసం చేస్తే 'జెన్-జీ' తరం ఊరుకోదు

## ఏపీ, తెలంగాణలో ప్రజలకోసం ఉద్యమిస్తాం

## మీడియాతో సీజేపీ తెలుగు రాష్ట్రాల యువత

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** దేశంలో ప్రతిపక్షాలను, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనలో పాల్గొన్న తెలుగు రాష్ట్రాలకు పలువురు యువకులు ధ్వజమెత్తారు. అన్యాయం, అరాచకం జరిగిన ప్రతిచోటా సీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందని వారు చెప్పారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ మల్లంగి, రుచిత్ ఆశా కమల్, అశోక్, పవన్ (హెచ్‌సీయూ), ప్రసాద్ (ఓయూ), యశ్ (కాకతీయ యూనివర్సిటీ) తదితరులు మాట్లాడారు. తెలంగాణలో సుమారు 22 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడటం ఆందోళనకరమన్నారు. దేశంలో లక్షలాది ప్రభుత్వ బడులను మూసివేస్తూ ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. దేశంలోని 80 వేల పాఠశాలల్లో విద్యార్థినులకు కనీసం టాయ్‌లెట్ సౌకర్యం కూడా లేదని, 'వికసిత్ భారత్' అంటే ఇదేనా అని నిలదీశారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. విద్యా వ్యవస్థపై రాబోయే తరాలకు నమ్మకం పెంచేందుకే తాము ఈ ఉద్యమం ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థి ఉద్యమాలతో చలించిన మానవతావాదులు ఆహారం అందిస్తే వారిని పాకిస్థాన్ వాళ్లంటూ అవమానపరిచారని, ఇది యావత్ దేశానికే అవమానకరమన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించేందుకు యువత ఏకమవుతోందని చెప్పారు. 'ఇది జెన్–జీ తరం.. మోసపూరిత విధానాలను చూస్తూ ఊరుకోదు. సీజేపీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగానూ ప్రభుత్వాల అక్రమాలపై నిరంతరం పోరాడుతుంద'ని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నీట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలోని ఏ ఒక్క రాజకీయ పార్టీ నేత కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని సీజేపీ ప్రతినిధులు ప్రశ్నించారు. విద్యావ్యవస్థపై నమ్మకాన్ని, ప్రేమను ఒలకబోసిన తెలంగాణ బీజేపీ నేతలు ఏమయ్యారని, పేద విద్యార్థిని ఆత్మఘోష వారికి వినపడదా అని ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూములు, కేబీఆర్ పార్కు అడవుల పరిరక్షణ కోసం ఇప్పటికే పోరాటం చేశామని, భవిష్యత్తులోనూ విద్యా, వైద్య రంగాల్లో జరిగే అన్యాయాలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. తమ ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకునే వారు 7277773355 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు.



# జూరాలను తాకిన కృష్ణమ్మ

## నేడు ఎంజీఎల్ఐ నుంచి రిజర్వాయర్లకు నీరు

ఎట్టకేలకు కృష్ణమ్మ జూరాలను తాకింది. ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కర్ణాటకలోని ఆలమట్టి డ్యాంకు వరద ప్రవాహం పెద్దఎత్తున చేరుతుండడం, నారాయణపూర్ డ్యాం కూడా నిండుతుండడంతో నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు ఆదివారం ఉదయం నుంచి కొద్దికొద్దిగా వరద ప్రారంభమై మధ్యాహ్నం వరకు 18 వేలు, రాత్రికి 22,600 క్యూసెక్కులకు చేరింది. సోమవారం మరింత పెరిగే అవకాశం ఉంది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35వేల క్యూసెక్కుల నీరు వస్తున్నది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఆలమట్టిలో వరద ప్రవాహం ఇదే తరహాలో కొనసాగితే శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రవాహం మొదలయ్యే అవకాశముందని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి మట్టానికి నిల్వలు చేరిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీరందిస్తామని ఆ ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు తెలిపారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఉన్న మహాత్మాగాంధీ లిఫ్టు ఎత్తిపోల పథకం (ఎంజీఎల్ఐ) ద్వారా ప్రధాన రిజర్వాయర్లకు సోమవారం నుంచి నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నగబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపనున్నట్లు స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

### కమ్మేసిన వాన మబ్బులు!

న్యూఢిల్లీ: నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతం నుంచి అరేబియా సముంద్రం వరకు విస్తరించిన వాన మేఘాలు 95 శాతం భూభాగాన్ని కమ్మేశాయి. ప్రస్తుతం కొంత తగ్గిన్పటికీ.. దేశంలో 88 నుంచి 92 శాతం భూభాగం మేఘాలతో కప్పి ఉంది. స్పష్టంగా చెప్పాలంటే ఈ నెల 21–22 తేదీల్లో 95 శాతం మేఘావృతమై ఉండగా.. ప్రస్తుతం అది 90 శాతంగా ఉంది.

# బంగాళాఖాతంలో వాయుగుండం..

## 31 వరకు పలు జిల్లాల్లో వర్షాలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వాయవ్య బంగాళాఖాతం దానికి ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా–పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ వాయుగుండం సోమవారం పారాదీప్–సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుందని వెల్లడించింది. దీని ప్రభావంతో 31వరకు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతోపాటు కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. కాగా, జూలైలో రాష్ట్రంలో 43% లోటు వర్షపాతం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. సాధారణ సగటు వర్షపాతం 227.4 మి.మీ కురువాల్సి ఉండగా, 109.7 మి.మీ కురిసిందని తెలిపింది.

# తొలిసారి ఈపీసీ విధానంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం


## 7,340 ఎల్ఐజీ ఫ్లాట్ల నిర్మాణానికి ఆహ్వానం

**10 ప్యాకేజీలు.. 16 టవర్లు.. 10 అంతస్తులతో నిర్మాణం**

**అధికంగా ప్యాకేజీ-2లో 129 కోట్లతో 1440 ఫ్లాట్లకు..**

**29 నుంచి.. ఆగస్టు 19 వరకు టెండర్ల స్వీకరణ**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిసారి ఈపీసీ విధానం**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పట్టణ గృహనిర్మాణ పథకం కింద కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇళ్ల (ఫ్లాట్ల) కేటాయింపు తరువాతే నిర్మాణాలు చేపట్టాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు టవర్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల వ్యవహారాన్ని కూడా పూర్తిచేసేందుకు హౌసింగ్ బోర్డు చర్యలు చేపట్టింది. హైదరాబాద్ మహానగరం పరిధిలోని 24 నియోజకవర్గాల్లో.. ఇప్పటివరకు స్థలాలు గుర్తించిన 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఎల్ఐజీ టవర్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించింది. బుధవారం (ఈ నెల 29) నుంచి ఆగస్టు 19 మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్లను స్వీకరించనున్నారు. మొత్తం 16 ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఎల్ఐజీ టవర్లను 10 ప్యాకేజీలుగా విభజించి టెండర్లను ఆహ్వానించారు. ఒక్కో టవర్‌ను స్టిల్ట్ ం 10 అంతస్తులతో నిర్మించాలని టెండర్ నోటీసులో పేర్కొన్నారు. నిర్మాణాన్ని సంప్రదాయ/మోనోలిథిక్ కాంక్రీట్ నిర్మా ణం లేదా మరేదైనా వినూత్న సాంకేతికత (షీర్‌వాల్ టెక్నాలజీ/ప్రీకాస్ట్ టెక్నాలజీ లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆమోదించిన విధంగా)తో ఒక్కో ఫ్లాట్‌ను 528.58 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని పేర్కొన్నారు. దీంతోపాటు నేల పరిస్థితులకు తగిన పునాదులు, సివిల్ పను లు, అంతర్గత మౌలిక సదుపాయాల కింద నీటి సరఫరా, శానిటరీ ఫిట్టింగ్‌లు, అంతర్గత విద్యుదీకరణ, లిఫ్టులు, ఫైర్ సేఫ్టీతో నిర్మాణాలు ఉండాలని టెండర్ నోటీసులో పొందుపరిచారు. అంతేకాకుండా.. ఈ పనులన్నింటికీ రెండేళ్ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ (నిర్మాణంలో ఏవైనా లోపాలు, తప్పులు ఉంటే వాటికి నిర్మాణ సంస్థే బాధ్యత వహించే) నిబంధనను కూడా పెట్టారు. జీహెచ్ఎంసీ లైసెన్స్ ఉన్న బిల్డర్లు ఈ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిసారిగా ఇంజనీరింగ్–ప్రొక్యూర్‌మెంట్–కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ విధానం ఎక్కువగా జాతీయ రహదారులు, రాష్ట్రంలోని ప్రత్యేక కారిడార్ల నిర్మాణంలో ఉంటుంది. త్వరితగతిన నిర్మాణం, నాణ్యతతో ఉండేందుకే ఈపీసీ పద్ధతిని తీసుకొస్తున్నట్టు హౌసింగ్ బోర్డు ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. హౌసింగ్ బోర్డు టెండర్ నోటీసులో ఇచ్చిన ప్యాకేజీల ప్రకారం.. ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలోనే దాదాపు 3,500 ఫ్లాట్లు రానున్నాయి. ఆ తరువాత రంగారెడ్డి జిల్లాకు 1,920, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు 1,920 చొప్పున ఫ్లాట్లు దక్కనున్నాయి.

# 150 ఏళ్ల నాటి కరువు పరిస్థితి

## తక్కువ నీటితో సాగయ్యే పంటలే మేలు: మంత్రి తుమ్మల

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రపంచంపై ప్రకృతి చాలా తీవ్రంగా దాడి చేసిందని, 150 సంవత్సరాల్లో లేని కరువు పరిస్థితి కనిపిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరరైన ఆయన మాట్లాడారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో మనదేశానికి వచ్చే నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దీంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. దీంతో రానున్న మార్చి, ఏప్రిల్ నెలల దాకా దుర్భిక్ష ప్రభావం ఉండవచ్చునన్నారు. తెలంగాణలో సరైన వర్షాలు కురవవని ఐఎండీ, ప్రపంచ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. వచ్చే నెలలో అంతంత మాత్రంగా కురిసే వర్షాలు మెట్ట పంటలకు ఉపయోగపడవచ్చునన్నారు. వరి సాగుకు చాలా కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ



కాలంలో తక్కువ సాగునీటితో చేతికొచ్చే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి పంటలను సాగుచేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. కాగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు చేపట్టాలని ఒక ప్రకటలో సూచించారు. మార్కెట్ కమిటీల పనితీరును సమగ్రంగా పరిశీలించేందుకు ఆరు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు వారం రోజులపాటు తనిఖీ చేస్తాయని పేర్కొన్నారు.

### 27 నుంచి రైతు వేదికల్లో విత్తన మేళా

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగుకు అనువైన ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతు వేదికలో 4 నుంచి 5 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

# సర్కార్ ఏమోకానీ సర్కస్ మాత్రం నడుపుతున్నారు

## రాష్ట్రంలో రానున్నది రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ ఉద్యమం: కేటీఆర్

**వచ్చేది బీఆర్ఎస్సే.. ముఖ్యమంత్రి కేసీఆరే**

**కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయిండ్రు**

**రేవంత్‌కు కర్రు కాల్చి వాత పెట్టుడు ఖాయం**

**బీజేపీతో బీఆర్ఎస్‌కు అండర్ స్టాండింగ్ లేదు**

**తెలంగాణ రాష్ట్రంలో అసలు బీజేపీయే లేదు**

**హైడ్రా అనేది సర్కార్ విధ్వంసకర ఆలోచన**

**కాంగ్రెస్ నేతలకు అదొక బ్లాక్ మెయిల్ టూల్**

**బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో 'ట్రిపుల్ ఆర్' ఉద్యమం రాబోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. ఆయన ఆదివారం ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులతో పాటు పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. రేవంత్‌సర్కార్ తీరు, బీజేపీ, హైడ్రా, గత ఎన్నికల్లో ఓటమి.. తదితర అంశాలపై ఆయన స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో నడుస్తున్నది సర్కార్ కాదని.. సర్కస్ నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నేతృత్వంలోని సర్కారేనని ధీమా వ్యక్తంచేశారు. రేవంత్ సర్కార్‌కు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టే రోజు దగ్గర్లోనే ఉన్నదని చెప్పారు.

### త్వరలో 'ట్రిపుల్ ఆర్' ఉద్యమం

రాష్ట్రంలో త్వరలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాజకీయాల్లో 'ట్రిపుల్ ఆర్'(రీకాల్, రిగ్రెట్, రివోల్ట్) ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. 'రీకాల్ అనగా బీఆర్ఎస్ పాలనను ప్రజలు గుర్తుచేసుకోవడం, రిగ్రెట్ అనగా కాంగ్రెస్ ను గెలిపించి తప్పు చేశామని పశ్చాత్తాపపడటం, రివోల్ట్ అనగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయడం' అని పేర్కొన్నారు. ఈ మూడు దశలు త్వరలోనే రానున్నాయని, గ్రామాల్లో కాంగ్రెస్ లీడర్లను ప్రజలు పరుగులు పెట్టించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. ఢిల్లీలో ప్రస్తుతం ఎలాంటి దృశ్యాలు చూస్తున్నారో.. త్వరలో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే పరిస్థితి ఎదురుకాబోతున్నదని చెప్పారు.

### అంచనాల్లో తేడా వల్లే ఓటమి

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడానికి గల కారణాలపై కేటీఆర్ స్పష్టతనిచ్చారు. 'ఓటమికి కారాణాలు తెలువదు అనడం తప్పు.. స్పష్టంగా తెలుసు' అంటూ కొన్ని పొరపాట్లను గుర్తు చేసుకున్నారు. కొందరు అభ్యర్థుల మార్పు, పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) మేనేజ్‌మెంట్‌లో లోపాలు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. సమాజంలో వచ్చిన మార్పులను అంచనా వేయడంలో కొంత వెనుకబడ్డామని తెలిపారు. సమాజం ఎంతగా మారిందో అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడ్డామని అంగీకరించారు. ఉదాహరణకు.. రైతుబంధు అందరికీ ఇచ్చామని తాము భావిస్తే, ప్రజల్లో మాత్రం 'నాకంటే ఎకువ భూమి ఉన్నోడికి, వంద ఎకరాలు ఉన్నోడికి ఎందుకు ఇచ్చారు?' అనే కోణంలో చర్చ జరిగిందని, దీనిని ముందే అంచనా వేయలేకపోయామని తెలిపారు కేసీఆర్, కేటీఆర్‌లకు అహంకారం వచ్చిందని ప్రచారం చేశారని, తాను ఎప్పుడైనా విద్యార్థులు, సామాజిక వర్గాలను బూతులు తిట్టానా.. అని ప్రశ్నించారు. తనకు ఆత్మవిశ్వాసం ఎకువని, గట్టిగా మాట్లాడితే అది అహంకారంగా కనిపిస్తున్నట్టున్నదని పేర్కొన్నారు అది తన 'మ్యానుఫ్యాక్చరింగ్ డిఫెక్ట్' కావొచ్చని సరదాగా వ్యాఖ్యానించారు

### సంపద సృష్టిస్తేనే పేదలకు సంక్షేమం

చరిత్రలో ఏ పెనుమార్పు వచ్చినా మనుషులు తొలుత చెడు గురించే ఎకువగా ఊహిస్తారని, అలాగే ఏఐ వల్ల కూడా రకరకాల ఆందోళనలు వ్యక్తవమవుతున్నాయని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వాలు హెల్త్ కేర్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రంగాల్లో ఏఐని గేమ్ ఛేంజర్‌గా వాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని టూల్‌గా మాత్రమే వాడాలని, ఓవర్ డిపెండ్ కావొద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తలసరి ఆదాయం రూ.94,000 ఉండగా, తాము దిగిపోయేనాటికి రూ.3,27,000కుకి చేరి దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేరుకున్నదని కేటీఆర్ గుర్తుచేశారు. 'సంపద పెంచడం.. పేదలకు పంచడం' అనే ఫిలాసఫీతోనే తాము ముందుకెళ్లామని స్పష్టం చేశారు

### సినిమా రంగం, నంది అవార్డులపై స్పందిస్తూ..

సినిమా ఇండస్ట్రీకి పదేండ్లుగా నంది అవార్డులు ఇవ్వాలన్న నిర్ణయం ఎందుకు జరుగలేదో తనకు వ్యక్తిగతంగా తెలియదని కేటీఆర్ బదులిచ్చారు. రాచకొండ వద్ద సుమారు 2,500 ఎకరాల్లో హాలీవుడ్‌ను మించిన అతిపెద్ద స్టూడియో కట్టాలని కేసీఆర్‌కు విజన్ ఉండేదని, కొంత భూ సేకరణ కూడా జరిగిందని, అది కార్యరూపం దాల్చేలోపు ప్రభుత్వ మార్పు జరిగిందని తెలిపారు

### కాళేశ్వరం ప్రాజెక్టుపై దీటైన సమాధానం

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేటీఆర్ కొట్టిపారేశారు. 2014కు ముందు తెలంగాణలో కేవలం 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే పండగా, కేసీఆర్ హయాంలో సాగునీటి విస్తీర్ణం పెరిగి నేడు తెలంగాణ భారతదేశానికి ధాన్య భాండాగారంగా మారిందని గణాంకాలు సహా తెలిపారు. ఈ ప్రాజెక్టు కారణంగానే ధాన్యం ఉత్పత్తి 3 కోట్ల టన్నులకు పెరిగిందని, దీనిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేరొన్నారు.

### బీజేపీతో కలిసేదే లేదు..

బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అన్న ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. రాష్ట్రంలో బీజేపీకి సంస్థాగతంగా బలం లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గాల్లోనే ఆ పార్టీ నాయకులు ఓడిపోయారని గుర్తుచేశారు. నాడు మోడీకి ఉన్న చరిష్మాతోనే ఎంపీ సీట్లు సాధించగలిగారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీతో ఎలాంటి అండర్ స్టాండింగ్ ఉండబోదని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.

### హైడ్రా ఒక బ్లాక్‌మెయిల్ టూల్

రాష్ట్రంలో హైడ్రా తీరుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రా అనేది ఒక విధ్వంసకర ఆలోచన. ఇదో బ్లాక్ మెయిల్ టూల్‌గా మారిందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు, మంత్రుల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆధారాలు సహా చూపించినా స్పందనలేదని విమర్శించారు. పేదల ఇండ్లను కూల్చివేస్తూ, పెద్దల భవనాలను పట్టించుకోకపోవడం హైడ్రా ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని స్పష్టంచేశారు. ఫార్మాసిటీ విషయంలో హైకోర్టులో ఒకటి, బయట ఒకటి చెబుతూ ప్రభుత్వం ఒక సరస్‌లా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమ పథకాలకు పైసలు లేవని, కానీ మూసీ ప్రక్షాళనకు మాత్రం నిధులు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువుతో అల్లాడుతున్న రైతులు

**రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వాన్ని వెంటనే వీడాలి**

**కాళేశ్వరం పరిధిలోని మోటర్లు తక్షణం ఆన్ చేయాలి**

**లేదంటే సూర్యాపేట నుంచే తిరుగుబాటు తప్పదు**

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి**

**ప్రజా దీవెన, సూర్యాపేట :** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని దుష్ప్రచారం చేస్తూ వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. నేడు అదే కాళేశ్వరం లిఫ్టుల మోటర్లు ఆన్ చేస్తే ప్రజలు, రైతులు విశ్వసించకపోగా ఈసడించుకొంటారని భయపడుతున్నదని అన్నారు. నేడు ప్రకృతి సిద్ధంగా వచ్చిన కరువు కాదని.. కేవలం కాంగ్రెస్ తెచ్చిన కరువేనని స్పష్టంచేశారు. వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని పంపుల వద్ద మోటర్లు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలని లేదంటే సూర్యాపేట నుంచి రైతులు, ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయంలో జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. గోదావరిలో ప్రస్తుతం దాదాపు లక్ష క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని కానీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలతోపాటు అనేక ప్రాంతాలకు మాత్రం నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కన్నెపల్లి వద్ద లిఫ్ట్ మోటర్లు ఆన్ చేస్తే నీళ్లు నేరుగా పంట పొలాల్లోకి చేరుతాయని, కానీ మోటర్లు ఆన్ చేస్తే విద్యుత్తు ఖర్చు అవుతుందని, అదీగాక కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని భావించి కాంగ్రెస్ సర్కార్ మొండిగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రారంబించాలని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజలు ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వ మెడలు వంచాల్సి అవసరం ఉన్నదని సూచించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తిరుగుబాటు తప్పదని అది సూర్యాపేట నుంచే ప్రారంభం అవుతుందని హెచ్చరించారు.

### బుల్లెట్ ట్రైన్ రూట్ మార్చొద్దు

హైదరాబాద్ నుంచి అమరావతికి బుల్లె ట్ ట్రైన్ ఏర్పాటు చేస్తున్నామని అది చౌటుప్పల్, చిట్యాల, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ మీదుగా అమరావతి వెళ్తుందని ఏడాది కాలంగా చెప్తూ.. ఇప్పుడు రూట్ మారుతుందనడంపై జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. బుల్లెట్ ట్రైన్‌పై ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. కానీ ఈ రూట్ మార్చాలని ఆలోచించడం సరికాదని చెప్పారు. దీనిపై ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని కోరారు. ఈ ప్రాంత కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని, చౌటుప్పల్, చిట్యాల, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్లేగా బీఆర్ఎస్ కూడా కృషి చేస్తుందని తెలిపారు.

# ప్రశ్నించే విద్యార్థులు దేశద్రోహులా?..

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు.. బండి, కొండా వ్యాఖ్యలు దుర్మార్గం**

**బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.. మోదీ భజన మాని, మోహన్ భాగవత్ మాట వినండి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రశ్నించే విద్యార్థులను దేశద్రోహులుగా ముద్రవేసి కాల్చి చంపినా తప్పులేదని కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్చిచంపేందుకు ఇదేమైనా సౌదీ అరేబియా దేశ రాజ్యాంగమా? అని సూటిగా ప్రశ్నించారు. నేటి తరం జెన్‌జీలు ప్రశ్నించే పిడుగులని, వారి హక్కును కాలరాస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ మాటలను పక్కనబెట్టి సౌదీ ఆరేబియా భాష మాట్లాడడం శోచనీయమని పేర్కొంటూ.. వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

'నీట్ లీకేజీ వ్యవహారంలో నరేంద్రమోదీకి భజన చేయడం మానుకోవాలని, ప్రశ్నించే నేటి తరంపై కరుణ చూపాలని, వారి ప్రశ్నలకు జవాబు చెప్పాలన్న మోహన్ భాగవత్ మాటలను వినండి' అని హితవు పలికారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ నేత పాశం మధుకర్ యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో విద్యార్థులు పూరించిన విప్లశంఖానికి కేంద్రం తలవంచకతప్పలేదని వ్యాఖ్యానించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని విద్యార్థుల విజయంగా అభివర్ణించారు.

### బీజేపీ ఎంపీల చిల్లర మాటలు

జెన్‌జీ పోరాటానికి ఢిల్లీ సర్కార్ తోకముడిచిందని శ్రవణ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తెలంగాణ బీజేపీ ఎంపీలు బండి సంజయ్, కొండా విశేశ్వర్‌రెడ్డి వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం, విదేశీ ఫండింగ్ ఉన్నదని, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి తిండి అందుతున్నదని చిల్లర ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

# రీయింబర్స్‌మెంట్ చెల్లించని రేవంత్..

**విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**'21 ఏళ్లకే పోటీ' అంశంపై సీఎంకు అధికారం లేదు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగాణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. సికింద్రాబాద్ టివోలీ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన కార్గిల్ విజయ్ దివస్ వేడుకలతో పాటు మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన వ్యక్తిగత విషయమని చెప్పారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో కేంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్లకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. ఈ పరేడ్ గ్రౌండ్స్‌లోని వీర సైనిక స్మారక స్థూపం వద్ద రాంచందర్‌రావు నివాళులు అర్పించారు.

# అపస్మారక స్థితిలో బిఆర్ఎస్ సీనియర్ నేత

**తీవ్రమైన గుండెపోటుతో అపస్మారక స్థితికి**

**వేగంగా స్పందించిన రోహిణి హాస్పిటల్ డాక్టర్లు**

**ప్రత్యేక పరిస్థితుల్లో తొమ్మిది సార్లు సీపీఆర్**

**హుటాహుటిన హనుమకొండకు కేటీఆర్, హరీశ్**

**పార్టీ అండగా ఉంటుందని కుటుంబీకులకు భరోసా**

**పెద్ది చికిత్సపై అనుక్షణం వైద్యులతో సంప్రదింపులు**

**డీజీపీ, సీపీలతో మాట్లాడి గ్రీన్ చానల్ ఏర్పాటు**

**గంట 40 నిమిషాల్లో సికింద్రాబాద్ యశోదకు..**

**నిపుణుల పర్యవేక్షణలో కొనసాగుతున్న చికిత్స**

**హాస్పిటల్‌కు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నేతలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయనకు ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం ఏడు గంటలకు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. ఉదయం 8గంటల నుంచి సుమారు గంట పాటు ఎనిమిది సార్లు సీపీఆర్ చేశామని, ప్రత్యేక పరిస్థితులను అంచనా వేసి తొమ్మిదోసారి ధైర్యం చేసి మళ్లీ సీపీఆర్ చేయడంతో గుండె లయ అందుకున్నదని.. నిజంగా ఇది మెడికల్ మిరాకిల్ అని డాక్టర్ మమతారెడ్డి తెలిపారు. అయితే, గుండె నుంచి ఊపిరితిత్తులకు వచ్చే మార్గంలో రక్తం గడ్డ కట్టిందని, అందుకు ఒక ఇంజెక్షన్ ఇచ్చామని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద దవాఖానకు తరలించామని ఆమె చెప్పారు.



### హుటాహుటిన హనుమకొండకు కేటీఆర్, హరీశ్‌రావు

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి గుండెపోటు వచ్చిందని తెలియగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత హరీశ్‌రావు ఆందోళనకు గురయ్యారు. ఆ వెంటనే పార్టీ అధినేత కేసీఆర్‌కు సమాచారం అందించి, హుటాహుటిన హనుమకొండకు బయల్దేరి వెళ్లారు. స్థానిక నాయకులతో మాట్లాడి పెద్ది ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి రోహిణి హాస్పిటల్‌కు చేరుకొని పెద్ది భార్య స్వప్నను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు. హాస్పిటల్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డితో ఎప్పటికప్పుడు వాకబు చేశారు. ఆ వెంటనే దవాఖాన యాజమాన్యంతో మాట్లాడి వైద్య బృందాలను సిద్ధం చేయించారు. మొదట ఎయిర్ అంబులెన్స్‌లో తరలించాలని భావించారు. అయితే మరింత సురక్షితంగా హైదరాబాద్‌కు తరలించేందుకు రాష్ట్ర డీజీపీ, పోలీసు కమిషనర్లు, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో మాట్లాడి గ్రీన్‌చానల్ ఏర్పాటు చేయించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఆధ్వర్యంలో అంబులెన్స్‌కు పోలీస్ పైలట్ వాహనాన్ని సమకూర్చడంతో గంట 40 నిమిషాల్లో అంబులెన్స్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావు సికింద్రాబాద్ యశోదకు దవాఖానకు చేరుకున్నారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు హాస్పిటల్‌లోనే ఉంటూ దగ్గరుండి చికిత్సను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం నిపుణుల పర్యవేక్షణలో సుదర్శన్‌రెడ్డికి వైద్యం అందిస్తున్నారు.

# చట్టం కఠినతరం

**నందన్ నిలేకణి నేతృత్వంలో ఏర్పాటు..**


**ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన**

**టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్**

**సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు**

**దెబ్బతిన్న మోదీ ఇమేజ్‌ను బాగు చేసుకునే**

**హైపవర్డ్ యత్నమిది: కాంగ్రెస్**



**న్యూఢిల్లీ :** పదేపదే ప్రశ్నపత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వంలో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దేశ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ టాస్క్‌ఫోర్స్ సిఫారసు చేస్తుందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ అనంతరం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తుచేసిన ప్రధాని.. సంస్కరణల ద్వారా పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. "విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. స్టూడెంట్స్ భవిష్యత్తుతో ఆడుకున్నవారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పటికే మేం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. సోమవారం పార్లమెంటులో.. అత్యంత కఠినమైన నిబంధనలతో కొత్త చట్టం తెచ్చేందుకు సిద్ధమవుతున్నాం" అని మోదీ తాజా వీడియో సందేశంలో వివరించారు. ప్రభుత్వం తక్షణ చర్యల గురించి మాత్రమే కాకుండా.. దీర్ఘకాలంలో చేపట్టాల్సిన సంస్థాగత సంస్కరణల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. "మనం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. టెక్నాలజీని గరిష్ఠంగా వినియోగించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరొందిన సాంకేతిక నిపుణుడు నందన్ నిలేకనీ నేతృత్వంలో పరీక్షావిధానంలో సంస్కరణల నిమిత్తం ఒక హై-పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం" అని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల విశ్వసనీయతను మరింత మెరుగుపరచేందుకు.. ఆ టాస్క్‌ఫోర్స్ చేసే సిఫారసులను వీలైనంత త్వరగా అమలుచేస్తామన్నారు. కాగా.. మోదీ ప్రకటించిన హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఇది పేపర్‌లీక్ విషయంలో దారుణంగా దెబ్బతిన్న ప్రధాని మోదీ ఇమేజ్‌ని బాగుచేసుకునేందుకు చేస్తున్న హై-పవర్డ్ ప్రయత్నం అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా చేశారు. 2024 జూన్‌లో సైతం.. నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమైన మోదీ సర్కారు డాక్టర్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. మళ్లీ 2026 జూలైలో కూడా నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను నియమించిందంటూ మోదీ సర్కారు వైఫల్యాలపై 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. రాధాకృష్ణన్ కమిటీ చేసిన 101 సిఫారసులను మోదీ సర్కారు ఇంకా అమలు కూడా చేయకముందే కొత్త కమిటీ వచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. 2024, 2026 నడుమ మోదీ సర్కారు ఎన్‌టీఏకు ఫుల్‌టైమ్ డైరెక్టర్ జనరల్‌ను కూడా నియమించలేకపోయిందని దుయ్యబట్టారు.

### యువతకు సాధికారతే మా లక్ష్యం

దేశంలో యువతీ యువకులంతా ఆత్మవిశ్వాసం, ఆత్మనిర్భరతతో సాధికారత సాధించేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'మై భారత్' ద్వారా చేపట్టిన వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమానికి ఎంపికైన 400 మంది యువతతో ప్రధాన మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం మాట్లాడారు. నేటి యువతలో ఒంటరిగా (సోలో) ప్రయాణించడం ఓ ట్రెండ్‌గా మారుతోందని మోదీ అన్నారు. ఓ వ్యక్తి ప్రపంచంతోపాటు తనని తాను తెలుసుకునేందుకు సోలో ట్రావెలింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒంటరిగా ప్రయాణం మొదలుపెట్టిన మీరంతా ఓ కుటుంబం అయ్యారని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న యువతను ఉద్దేశించి అన్నారు. కాగా, భారతదేశ సరిహద్దుల్లో ఉన్న గ్రామాలను దేశ తొలి గ్రామాలనే భావన తీసుకురావడం, అక్కడి ప్రజలను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన పోటీ ద్వారా దేశ నలమూలలుకు చెందిన 400 మంది యువతను ఈ కార్యక్రమానికి ఎంపిక చేశారు. వీరంతా జూన్ 4 నుంచి జూన్ 30 వరకు వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా లద్ధాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని ఎంపిక చేసిన 74 గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# స్వదేశీ సాంకేతికతతో స్వయం సమృద్ధి

**రక్షణ ఉత్పత్తులపై పెరుగుతున్న విశ్వాసం**

**స్వదేశీ సాంకేతికతతో స్వయంసమృద్ధి సాధిద్దాం**

**వోకల్ ఫర్ లోకల్ బలోపేతం చేద్దాం**

**రూ.12 వేల కోట్లకు ఖాదీ విక్రయాలు**

**వినాయక చవితికి మట్టి గణేశుడిని పూజిద్దాం**

**అది ప్రకృతిని పూజించడంతో సమానం**

**తల్లిదండ్రులు మన తొలి గురువులు**

**వర్ధంతి వేళ అబ్దుల్ కలామ్ను స్మరించుకుందాం**

**పంద్రాగస్టుపై అభిప్రాయాలు, సూచనలు పంపండి**

**వాన చినుకులను ఒడిసిపట్టండి**

**మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ పిలుపు**

**న్యూఢిల్లీ:** అన్నిరంగాల్లోనూ ముఖ్యంగా రక్షణ రంగానికి సంబంధించిన ఉత్పత్తుల విషయంలో యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆదివారం మన్ కీ బాత్ 136 వ భాగంలో ప్రసంగిస్తూ భార త్ సాంకేతికత పట్ల ప్రపంచానికి విశ్వాసం నెలకొందని తెలిపారు.

### కార్గిల్ వీరులకు నివాళి

మన జీవితంలో కొన్ని తేదీలను గుర్తుంచుకోవడానికి క్యాలెండర్ చూడాల్సిన అవసరం లేదు. ఈ రోజు – జూలై 26–అలాంటి ఒక తేదీ. ఈ రోజు కార్గిల్ విజయ్ దివస్. ఈ రోజు మనలో గర్వాన్ని నింపుతుంది. అమరవీరులందరికీ, ధైర్యవంతులైన సైనికులందరికీ నేను నా గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. నేడు భారతదేశం తన సైనికుల సాహసంతో పాటు సాంకేతిక సామర్థ్యాలను కూడా నిరంతరం బలోపేతం చేసుకుంటోంది. కొన్ని రోజుల కిందట ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి చేర్చారు. ఈ ఆధునిక యుద్ధనౌకను భారతదేశంలోనే రూపకల్పన చేసి, నిర్మించారు. దీనిలోని 75 శాతానికి పైగా సామగ్రి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ఇది ఆత్మనిర్భర్ భారతదేశం విషయంలో పెరుగుతున్న శక్తికి ప్రతీక. ఈ నెలలో పినాక లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ను డీఆర్డీఓ విజయవంతంగా పరీక్షించింది. ఈ విజయం మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల సామూహిక కృషి ఫలితం. రెండు మూడు రోజుల కిందటేకుశ క్షిపణిని కూడా డీఆర్డీఓ విజయవంతంగా పరీక్షించింది. నేడు రక్షణ ఉత్పత్తి, రక్షణ ఎగుమతులు లేదా మిత్ర దేశాలతో రాజకీయ సహకారం వంటి ఏ విషయంలో అయినా సరే–భారతదేశం నిరంతరం కొత్త శిఖరాల వైపు దూసుకుపోతోం ది. ఈ నెల మొదట్లో నేను ఇండోనేషియాలో ఉన్నాను. అక్కడ బ్రహ్మోస్, ఆస్త్ర క్షిపణుల కోసం ఒక కీలకమైన ఒప్పందం కుదిరింది. భారతదేశ రక్షణ పరికరాలు, సాంకేతిక "తపై ప్రపంచ విశ్వాసం పెరుగుతోంది. ఈ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మన అమరవీరులకు నివాళులర్పిద్దాం. సురక్షితమైన, సమర్థవంతమైన, స్వయం సమృద్ధి కలిగిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సంకల్పాన్ని మరింత బలపరుచుకుందాం అని ప్రధాని మోడీ తెలిపారు.

### ఆగస్టు 15పై మీ సూచనలు పంపండి

మరికొన్ని వారాల్లో మనం మనస్వాతంత్ర్య మహోత్సవాన్ని కూడా జరుపుకోబోతున్నాం. ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీ యుడికి గర్వకారణమైన రోజు, ప్రతి సంవత్సరం ఆగస్టు15వ తేదీకి ముందు మీరు నాకు ఎన్నో ఆలోచనలు, సూచన లు పంపిస్తుంటారు. ఈ సంవత్సరం కూడా మైగోవ్పైపై మీ అభిప్రాయాలను పంచుకోండి. మీ సూచనల కోసం ఎదురుచూస్తున్నాను అని ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం కిందటి ఎపిసోడ్లో నేను క్యాచ్ ది రెయిన్ ప్రచారం గురించి చర్చించాను. ప్రతి వర్షపు చినుకును కాపాడే ఈ ప్రచారాన్ని ఒక ప్ర జా ఉద్యమంగా మార్చాలని నేను మిమ్మల్ని కోరాను. వాన నీరు ఎక్కడ పడినా, ఎప్పుడు పడినా దాన్ని సంరక్షించండి. జూలై 4వ తేదీ నుండి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతోంది అని మోడీ తెలిపారు.

### వోకల్ ఫర్ లోకల్ బలోపేతం

మరికొద్ది రోజుల్లో– ఆగస్టు 7వ తేదీన మన దేశం జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ రోజున, హస్తకళలను ప్రోత్సహించడం ద్వారా మన నేత కార్మి క మిత్రులను గౌరవించాలని నేను అందరినీ కోరుతున్నాను. వోక ల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం. నేను ప్రత్యే కంగా ప్రస్తావించాలనుకుంటున్న మరో విషయం ఖాదీ. మహాత్మా గాంధీకి ఖాదీ అంటే చాలా ఇష్టమని మనందరికీ తెలుసు. గత కొన్నేళ్లుగా ఖాదీకి చాలా ప్రజాదరణ లభిస్తోంది. గత 12 సంవత్స రాలలో దీని అమ్మ కాలు ఆరు రెట్లు పెరిగాయి. ఇది ఇప్పుడు దాదాపు 8,000 కోట్ల రూపాయలకు చేరుకుంది. రాబోయే పండుగల సమయం లో మీరందరూ ఏదైనా ఖాదీ వస్త్రం లేదా చేనేత వస్త్రం లేదా హస్తకళల వస్తువును కొనుగోలు చేయాలని నేను రుతున్నాను. అని మోడీ అన్నారు.

రేపు– అంటే జూలై 27వ తేదీన భారతర త్న పురస్కార గ్రహీత డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి. ఉపాధ్యాయుడి పాత్ర ఆయనకు అత్యంత ప్రియమైనది. పిల్లలను, యువతను పెద్ద కలలు 5 "నడానికి ఆయన ప్రేరేపించారు. యాదృచ్ఛికంగా ఈ వారంలోనే మనం పవిత్ర పర్వదినమైన గురు పూర్ణిమను జరుపుకోబోతున్నాం. మన తల్లిదం డ్రులు గురువులకు వందనాలు మన మొదటి గురువులు. పాఠశాల ఉపాధ్యాయులు మనకు అక్షరజ్ఞానం అందిస్తారు. అటువంటి గురువులం దరికీ కృతజ్ఞతలు తెలియజేయడానికి గురు పూర్ణిమ ఒక సందర్భం. దేశంలోని ఉపాధ్యాయులు, గురువులందరికీ నేను నా శ్రద్ధాపూర్వక ప్రణామాలు అందజేస్తున్నాను అని మోడీ చెప్పారు.

# విద్యార్థుల పైనే విరుచుకపడతారా

**వాటి వాడకాన్ని ఎవరు అనుమతించారు?**

**సాధారణ దుస్తుల్లో దాడి చేసింది ఎవరు?**

**వారిపై హింసకు ఎవరు బాధ్యులు?**

**అమిత్ షాపై రాహుల్ ప్రశ్నల వర్షం**

**కేంద్ర హోం మంత్రిపై కాంగ్రెస్ నేత లేఖాస్త్రం**

**పార్లమెంట్లో తేల్చుకుంటామని వార్నింగ్**

**న్యూఢిల్లీ:** జూలై 20న విద్యార్థుల నిరసనలో పోలీసులు చేసిన అమానుష దాడికి బాధ్యులెవరని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిలదీశారు. దీనికి ప్ర భుత్వం జవాబుదారీతనానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు తీవ్రమైన ప్రశ్నలతో కూడిన లేఖను అమిత్ షాకు ఆదివారం ఆయన రాశారు.



పెల్లెట్ తుపాకుల వాడకాన్ని ఎవరు ఆమోదిం చారు? ప్రాణాలు తీసేంత బలప్రయోగాన్ని ఎవరు అనుమతించారు? సాధారణ దుస్తుల్లో ఉన్న వ్యక్తులు ఎవరు? వారు పోలీసులా లేదా ఇతరులా? సమస్యను పరిష్కరించడంలో చర్చల మార్గం ఎందుకు ఎంచుకోలేదు? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఇంతకు ముందు రాహుల్ గాంధీ అమిత్ షాను నేరుగా బాధ్యుడిగా పేర్కొన్నా రు. విద్యార్థులపై జరిగిన హింసకు ఆయనే అనుమతి ఇచ్చారని అన్నారు. పెల్లెట్ తుపాకులు" సహా ప్రాణాంతక ఆయుధాల వాడకాన్ని ఆయనే అనుమతించారని చెప్పారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులపై స్వంత దళాలు కాల్పులు జరపడాన్ని అంగీకరించలేమని స్పష్టం చేశారు. ఇది పార్లమెంటులో ప్రధాన అంశం అవుతుందని చెప్పారు. పెల్లెట్ కారణంగా కంటికి గాయం తగిలిన పంతొమ్మిదేళ్ల సాహిల్ అనే విద్యార్థిని తాను కలిసినట్టు రాహుల్ గాంధీ తెలిపారు. పోలీసుల బలప్రయోగంలో ఒక జర్నలిస్టు కూడా గాయపడ్డారని ఆయన ఆరోపించారు.

# పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదు

**సుదీర్ఘమైనది మా ఉద్యమ పంథా**

**డిమాండ్లు తీర్చే వరకు పోరాటం ఆగదు**

**వీడియో సందేశంలో సీజేపీ చీఫ్ దీప్కే స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ:** ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే. మేం ప్రయాణిస్తున్న ఉద్యమ బాట సుదూరమైనది. 37 రోజుల నిరంతర ఉద్యమం తర్వాత ఈ విజయం సాధించాం. అందరు మద్దతుదారులకు ధన్యవా దాలు అని ఆదివారం విడుదల చేసిన వీడియోలో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. విద్యా మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన ఒక రోజు తర్వాత ఈ వీడియోను విడుదల చేశారు. ఇది ప్రజాస్వామ్య విజయమని చెప్పారు. నన్ను హీరోగా చూడకండి అని కూడా అన్నారు. ఒక వ్యక్తిని హీరోగా చేస్తే దేశం బాధపడిందని గత అనుభవాలు గుర్తు చేశారు. ఉద్యమం ఇంకా కొనసాగుతుందని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై ఇరవై తేదీన పోలీసులు చేసిన కార్యాచరణపై చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. పరీక్షా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని అన్నారు. ఉద్యమం కొన సాగుతుందని ఆయన చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత కూడా మిగిలిన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆగదని కొత్త వీడియోలో స్పష్టం చేశారు.

# భగ్గుమన్న సౌదీ శుద్ధికేంద్రం



**రియాద్:** సౌదీ అరేబియాపైకి హౌతీ తిరుగుబాటు దళాలు దండెత్తాయి. యెడెన్లోని ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటు దళాలు సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేశాయి. యాన్సు జీజాన్ నగరాల్లోని ఆరామ్కో చమురు సౌకర్యాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినట్లు హౌతీ మిలటరీ ప్రతినిధి యాహ్యా సారీ తెలిపారు. ఈ దాడులు విజయవంతమైనట్లు పేర్కొన్నారు. హౌతీ మాధ్యమాలు జీజాన్లో అగ్ని ప్రమాదాలు చెలరేగినట్లు తెలిపాయి. సోషల్ మీడియాలో జీజాన్ ఆరామ్కో శుద్ధి కేంద్రం దిశగా పొగలేచిన దృశ్యాలు వైరల్గా మారాయి. జీజాన్, యాన్బు నివాసితులకు హెచ్చరికలు జారీ చేసిన కొద్ది సేపటికే వాటిని సౌదీ పౌర రక్షణ శాఖ ఎత్తివేసింది. కొన్ని నివేదికల ప్రకారం సౌదీ వైమానిక రక్షణ వ్యవస్థలు యాన్బు వైపు వచ్చిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకున్నాయి. సౌదీ అధికారులు ఇంతవరకు ఎలాంటి నష్టం లేదా ప్రాణనష్టం గురించి అధికారికంగా వెల్లడించలేదు. సౌదీపై నావికా దిగ్బంధనం కొనసాగుతుంద ని, మరిన్ని చర్యలు తీసుకుంటామని హౌతీలు హెచ్చరించారు. సౌదీ కూటమి కూడా అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇది హుదైదా నౌకాశ్రయ నగరంపై సౌదీ వైమానిక దాడులకు ప్రతిస్పందనగా జరిగింది. సౌదీ నేతృత్వంలోని కూటమి శుక్రవారం హుందైదా ప్రాంతంలోని హౌతీ సైనిక స్థావరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఎర్ర సముద్రంలో సౌది చమురు నౌకలపై దాడులు చేసి, సాదీ నౌకలపై హౌతీలు నావికా దిగ్బంధనం విధించిన తర్వాత ఈ దాడులు జరిగాయి. సౌదీ కూటమి ప్రకారం ఈ దాడులు వాణిజ్య నౌకలకు ముప్పు కలిగించే సైనిక లక్ష్యాలపైనే జరిగాయి. హౌతీ మాధ్యమాలు మాత్రం పౌర సౌకర్యాలపై దాడి జరిగినట్లు చెప్పాయి. హుదైదా, కమరాన్ ద్వీపంలో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటనలు మధ్యప్రాచ్యంలో ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతల నేపథ్యం లో జరుగుతున్నాయి. ఈ పరిణామాలు ఎర్రసముద్రం నౌకా మార్గాలు, చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి

# నిండుకున్న అగ్రరాజ్యం ఆయుధాగారం

**వాషింగ్టన్:** అమెరికా ఆయుధాగారం ఖాళీ అయిపోయింది. దీంతో ఇరాన్పై దాదాపు 13 రోజుల పాటు కొనసాగిన వరుస వైమానిక దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా ఆపేశారు. ఇటీవలి రోజుల్లో అమెరికా సైన్యం ఇరాన్లోని సైనిక లక్ష్యాలపై 13వ రాత్రి వరకు వరుసగా దాడు లు నిర్వహించింది. హోర్ముజ్ జలసంధి దగ్గర వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిస్పందనగా ఈ దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆయుధాగారం ఖాళీ కావడంతో దాడులకు ట్రం ప్ విరామం ఇచ్చారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది.

### ఎడా పెడా క్షిపణుల వినియోగం

ఈ విరామానికి కారణం కేవలం దౌత్య చర్చలు మాత్రమే కాదని కొందరు అధికారులు పేర్కొన్నాయని అంతర్జాతీయ మీడి యా వెల్లడించింది. అమెరికా సైన్యం వద్ద ఉన్న ఆధునా తన క్షిపణులు, వాయు రక్షణ వ్యవస్థలు వేగంగా ఖాళీ అయిపోయాయని పెంటగాన్ లోపలి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. టొమాహాక్ క్రూయిజ్ క్షిపణులు, జాస్మ్ లాంటి దీర్ఘశ్రేణి ఇచ్చిత క్షిపణులు, పేట్రియాట్, థాడ్ లాంటి వాయు రక్షణ ఇంటర్ సెప్టర్లు యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారీగా వినియోగించబడ్డాయి.

### మందుగుండు నిల్వలు నిల్

కేంద్రీయ వ్యూహాత్మక అధ్యయనాల సంస్థ లెక్కల ప్రకారం కొన్ని ముఖ్యమైన మందుగుండు నిల్వలు ఖాళీ అయిపోయా యి. కొన్ని రకాల క్షిపణులను తిరిగి తయారుచేసి, రంగంలోకి దించడానికి సంవత్సరాలు పట్టవచ్చనే అంచనాలు ఉన్నాయి. ఇందువల్ల ఇండో–పసిఫిక్ ప్రాంతంలో మరో పెద్ద సంఘర్షణకు అమెరికా సిద్ధంగా ఉండగలదా అనే ఆందోళన కూడా పెరుగుతోందని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

### గతంలో ఇదే విషయంపై ట్రంప్ ఒప్పుకోలు

రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మాత్రం మందుగుండు కొరత లేదని, నిల్వలు బలంగా ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ కొందరు అధికారులు వైట్ హౌస్కు పూర్తి సమాచారం అందడం లేదని భావిస్తున్నారు. ట్రంప్ ఇంతకు ముందు కూడా యుద్ధం కొనసాగితే నాలుగు వారాల్లో నిల్వలు అయిపో రాయని స్వయంగా ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి. ట్రంప్ ఇప్పుడు చర్చలు కొనసాగుతున్నాయని, ఇరాన్ మరింత తీవ్రంగా చర్చల పట్ల ఆసక్తి చూపుతోందని చెప్పారు. అయితే అమెరికా సైన్యం పూర్తి సిద్ధంగా ఉందని, అవసరమైతే మరింత భారీ దాడులు చేయడానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్న ప్పటికీ ట్రంప్ రెండు మార్గాలు సూచించారు. ఒకటి ప్రస్తుత దాడులను కొనసాగిం చడం లేదా మరింత తీవ్రం చేయడం. రెండోది సంధానాల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం. ఇరాన్ ఇంకా పూర్తి సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# రూ. 2,278 కోట్లతో ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు అడుగులు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీ లక వ్యాఖ్య

**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఉత్తర తెలంగాణ రూపురేఖలను మా ర్చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మ రో చారిత్రక ఘట్టానికి తెరతీసిం ది. సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో, ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణాని కి రూ. 2,278.14 కోట్లతో పరి పాలనా అనుమతులు మంజూ రు చేస్తూ ప్రభుత్వం శు భవార్త అందించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రా జెక్టు ఉత్తర తెలంగాణ రవాణా, పారిశ్రామిక రంగానికి ఒక బిగ్ 'గే మ్‌చేంజర్' కాబోతోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశా రు. భారీ విస్తీర్ణంలో మొత్తం 2,009. 23 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును తీర్చి దిద్దనున్నారు. 1,609.23 ఎకరా లు భారత వైమానిక దళం (IAF) వ్యూహాత్మక అవసరాలకు. 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్ క్లేవ్, అధునాతన వీ-ూ (మె యింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్), కార్గో టెర్మినల్ మరియు విమాన హ్యాంగర్ల కోసం కాగా వచ్చే డిసెం బర్ 31, 2026 నాటికి భూసేకర ణతో పాటు రహదారులు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తర లింపు, మిషన్ భగీరథ పైప్‌లైన్ల మార్పు వంటి పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ అ య్యాయి. ఈ జాయింట్ యూజర్



ఎయిర్ ఫీల్డ్ కేవలం విమానాల రాకపోక లకే పరిమితం కాకుండా, ఒక మ ల్టీ-మోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా మారనుంది. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆ ఫ్ ఇండియా (AAI) ల ఉమ్మడి భాగస్వామ్యంతో రూపుది ద్దు కుంటున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల వే లాది మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి మార్గాలు లభిస్తాయి. ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక ఉత్పత్తులు, వ్యవసాయ దిగుబ డుల వేగవంతమైన రవాణాకు కార్గో టెర్మినల్ పెద్ద ఎత్తున తోడ్ప డుతుంది.

### పర్యాటక & రక్షణ రంగాల అ భి వృద్ధి

ఆదిలాబాద్ గిరిజన సంస్కృతి, పర్యాటక ప్రాంతాలకు కనెక్టివిటీ పెరగడమే కాకుండా, దేశ రక్షణ రంగానికి వ్యూహాత్మక స్థావరంగా మారుతుందని, కేంద్ర రక్షణ, పౌ ర విమానయాన మంత్రిత్వ శా ఖ లతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితం గానే ఈ ప్రాజెక్టు వేగంగా కార్య రూపం దాలుస్తోంది. భూసేకరణ తో పాటు మౌలిక వసతుల మా ర్పిడి వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ప్రాంతీయ సమతుల్యాభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భ వనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. త్వ రలోనే భూసేకరణ పనులు వే గ వంతం కానుండటంతో, ఆది లా బాద్ త్వరలోనే గగనతల ప టం లో తన ప్రత్యేక ముద్ర వేయ బో తోందని పరిశీలకులు భావిస్తు న్నారు.

## సాగర్ ఆయకట్టు రైతులకు సాగు, తాగు నీరు ఇవ్వకుంటే నిరాహార దీక్ష చేస్తా.' : మల్లయ్య యాదవ్





**ప్రజా దీవెన, కోదాడ :** నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతులకు సాగునీరు తాగునీరు అందించాలని లేనిపక్షంలో వారం రోజులలో నిరాహార దీక్ష చేస్తానని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు కోదాడ మండల పరిధిలోని గణపవరం స్టేజ్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్షోభం లో వ్యవసాయం మహా ధర్నా కార్యక్రమాని నిర్వహించారు ఈ ధర్నాకు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. కే సి ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 24గంటలు విద్యుత్ రైతులకు అందించి రైతులకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి సొంత నియోజకవర్గానికి సాగర్ నీళ్లు ఇవ్వకుండా పక్కా జిల్లాకు తరించుకుపోయారంటే ఆయనకు నియోజకవర్గ ప్రజలపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కేవలం కమిషన్ కోసమే తప్ప ప్రజల ప్రయోజనం కోసం కాదని అన్నారు. కృష్ణా జలాలు లేనప్పుడు ఎన్ని లిఫ్టు ఉంటే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు గాలి మోటార్లపై తిరుగుతూ ఇప్పటికే రిఫ్టై ఇరిగేషన్ వద్ద పది సార్లు పరిశీలించారే తప్ప ఫలితం శూన్యం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగర్ ఆయకట్టు రైతులకు , తాగు సాగు నీరు వెంటనే అందించకుంటే తాను నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు ఈ మహా ధర్నా లో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని మేళ్లచెరువు రోడ్డుపై బైఠాయించటంతో రాకపోకలకు శ్రీవారి ఇబ్బందులు ఏర్పడి కిలోమీటర్ ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు ట్రాఫిక్ ను చక్క పెట్టారు . ఈ కార్యక్రమంలో కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, గణపవరం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పొట్ట కిరణ్ కుమార్,తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, రామలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు వరదారావు,బ్రహ్మం, గణపవరం మాజీ సర్పంచ్ జాబిశెట్టి చంద్రమౌళి, పొగడ్రాయి టిఆర్ఎస్ నాయకులు వేలాద్రి తదితరులు పాల్గొన్నారు

## 43 వసంతాలకు అపూర్వ కలయిక

### శాలిగౌరారం లో 1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**శాలిగౌరారం జూలై 26 :** వారంతా 43 ఏళ్ల క్రితం ఒకే స్కూల్లో 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు. ఆత్మీయ సమ్మేళనం పేరిట ఆదివారం ఒకే వేదికపై కలిశారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శాలిగౌరారం లోని ఒక ఫంక్షన్ హాల్లో 43 వసంతాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని ఆనందపడ్డారు. చిన్ననాటి స్నేహం, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. ఈ సమ్మేళనం లో వారు కలుసుకోవడం తో పాత స్నేహ బంధాలు మరింత బలపడ్డాయి. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన పూర్వ ప్రధానోపాధ్యాయులు గుండా వరదయ్య, బయాలాజీ ఉపాధ్యాయులు మహ్మద్ షబ్బీర్ అలీ గుర్తుచేసుకుని ఆనందంగా గడిపి వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను బోధించారని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిల్లంశెట్టి గణేష్,టేకుల సులోధర్, బండారు వేణు, బండారు రామస్వామి, గుండ్ల సోములు, మారోజు వెంకటాచారి, పాల్వాయి హరివర్ధన్ రెడ్డి, మిర్యాల గణేష్, కొడవటికంటి సుబ్రమణ్య శర్మ, బండారు శ్రీనివాస్,పాదూరి శ్రీదేవి, పాదూరి పుష్పా, శకుంతల, సుమలత, సుమతి, హేమలత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్



**ప్రజా దీవెన తుంగతుర్తి :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఇటీవల కోమటిరెడ్డి బ్రదర్స్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయిన మందుల సామేలు వారు చేసిన సహాయాన్ని మరచి మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. నాడు ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారంలో తిరిగి డబ్బు ఖర్చు పెట్టుకుని గెలిపించిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ది అన్నారు. అలాంటి వ్యక్తిపై నేడు ఎమ్మెల్యే సామెల్ అక్కసు వెళ్ళగకుతున్నారంటే ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. తుంగతుర్తి తో రాజగోపాల్ రెడ్డికి సంబంధం లేకుంటే ఎందుకు టికెటు ప్రాధేయపడ్డారో సమాధానం చెప్పాలని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వై తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మల్లెపాక చంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, కాసర్ల సైదులు, నకరికంటి అయోధ్య,చింతకుంట్ల నాగయ్య, పేర్ల నరేష్, పేర్ల ప్రహ్లాద, జటంగి హరిప్రసాద్, జటంగి గంగయ్య, వీరబోయిన సందీప్, వీరబోయిన నరేష్, పచ్చిపాల గణేష్, వర్ధల్లి నరేష్, దాచేపల్లి సతీష్, జటంగి మహేష్, కంచం సంతోష్,మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తారమైన వానలు కొరకు ప్రత్యేక ప్రార్ధనలు



**ప్రజా దీవెన కోదాడ :** వర్షాలు లేక రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు విస్తారంగా కురిసి పంటలతో తులదోగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య తెలిపారు ఆదివారం పట్టణంలోని స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ వి. యేసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన వర్షపాతం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, కాలువల ద్వారా నీరు అందక సాగు భూములు బీడుగా మారుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు ఎండిపోయిన పంటలను చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్న దయనీయ పరిస్థితి నెలకొన్నదని గుర్తు చేశారు వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ ఆశించిన మేర వర్షాలు లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవుడు తన కృపను చూపి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిపించి, రైతులను ఆదుకొని తిరుసంపదలు పాడిపంటలు అందజేయాలని ప్రార్థించినట్టు తెలిపారు కార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో వరం

### శాలిగౌరారంలో సాయి నైసా ఉచిత మెగా హెల్త్ క్యాంప్.



**శాలిగౌరారం :** ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో వరం లాంటివని శాలిగౌరారం సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు అన్నారు. నల్లగొండ లోని సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం శాలిగౌరారం జడ్పీ స్కూల్ లో మెగా సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ ఛైర్మెన్ రాపోలు దత్త గణేష్ తో కలిసి సర్పంచ్ శేఖర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణకు ఈసీజీ , షుగర్, బి.పి టెస్టులు, థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ వైద్య శిబిరానికి మండల లోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ రాపోలు ఆవంత్ ఆధ్వర్యంలో ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అనిల్ కుమార్ రాపోలు డాక్టర్ దివ్య డాక్టర్ బచ్చు రాజేంద్ర ప్రసాద్,డాక్టర్ వినయా పాల్గొని రోగులకు పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని,ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తిస్తే చికిత్స సులభంగా ఉంటుంది అని సూచించారు. అన్ని రకాల ఇన్సూరెన్స్ లకు క్యాష్ లెస్ సౌకర్యం, రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో వైస్ ఛైర్మెన్ చామల మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, వల్లాల గ్రామ మాజీ సర్పంచ్, ఎంపిటిసి షేక్ ఇంతియాజ్ అహ్మద్, తక్కళ్లపహాడ్ సర్పంచ్ కట్టంగూరి సురేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,హాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జీఆర్ ఫౌండేషన్ అండగా



**ప్రజా దీవెన తుంగతుర్తి :** తుంగతుర్తి మండలం లో గత కొన్ని సంవత్సరాలుగా జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సంస్థ వ్యవస్థాపకులు గోపగాని రమేష్ గౌడ్ పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయంతో పాటు ఇతరత్రా సహాయ సహకారాలు అందిస్తున్నారు . అందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన కత్తుల వెంకన్న సతీమణి కత్తుల నవ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని జీఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి తమ వంతు సహాయాన్ని అందించారు. జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీఆర్ ఫౌండేషన్ సభ్యులు నల్లబెల్లి వెంకటేష్, బొంకూరి రాంబాబు, పోలేపల్లి కిరణ్, దుర్సోజు శివకుమార్, అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, కత్తుల నరేందర్, కత్తుల నవీన్, మల్లెపాక అజిత్, బంగారు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా వంగ శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాదీవెన తుంగతుర్తి :** తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వంగ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్ల ఆంజనేయులు వెల్లడించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగిన సమావేశం లో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శంకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గంలోని కళాకారులందరినీ సంఘం ఆధ్వర్యంలో ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని అన్నారు. వంగ శంకర్ ఎన్నిక పట్ల వెంపటి గ్రామస్తులు, కళాకారులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కళాకారుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాస్థాయి ఎన్నికలు

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** రాష్ట్రంలో తెలంగాణ గవర్న మెం ట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసో సియేషన్ (౧+జ+ూూ)కు చెంది న ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం జిల్లాస్థాయిలో ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాల (అ టానమస్) నల్గొండలో ఎన్నికలు జరిగాయి . ఈ ఎన్నికల్లో ఎన్నిక ల ప్రధాన అధికారిగా డాక్టర్ బి. వీరన్న బాధ్యతలు నిర్వహించగా ఎన్నికల్లో డా.కడారు సురేందర్ రెడ్డి ప్యానెల్ సభ్యులు జిల్లా బాధ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు .ఈ ఎన్నికలలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్జీ కళాశాల(అటానమస్) నల్గొండ కు చెందిన నర్సింగు కోటయ్య చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు, జిల్లా ప్రెసిడెంట్ గా నకిరే కల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు అ యిన కే ప్రవీణ్ రెడ్డి , జిల్లా కోశాధి కారిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ క ళాశాల (అటా నమస్) నల్గొండ కు చెందిన ఈ రాంరెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. గెలు పొం దిన జిల్లా బాధ్యులను తెలంగా ణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసో సియేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డా. కె. సురేం దర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్ట ర్ గోపి , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెల్లి యాదయ్య ,రాష్ట్ర ఆర్గనైజింగ్



సెక్రటరీ డాక్టర్ రాజా రామ్ అభినందించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రా జారామ్ మాట్లాడుతూ జిల్లాస్థా యి ఏకగ్రీవ ఎన్నిక కళాశాల ఉ న్నతవిద్యా అధ్యాపకుల ఐక్య తకు ఇది నిదర్శనమని అన్నా రు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల అన్ని సమస్యలు తీర్చడంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మరియు అధ్యక్షులు గోపి ల కృషి ఎంతో ఉందని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నర్సింగు కోటయ్య మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఉన్న ప్రాథమిక సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానని ఉద్యోగుల హక్కులకు భంగం కలగకుండా వారి గౌరవాన్ని కా పాడుతానని, ప్రాథమిక స భ్యు లందరి నమ్మకాన్ని నిల బె ట్టు కుంటాను అని అన్నారు.ఈ కా ర్యక్రమంలో ప్రో. అరవింద, డాక్ట ర్ వెంకటకృష్ణ, ఈ రాంరెడ్డి, సిహె చ్ అజయ్ కుమార్, కే ప్రవీణ్ రె డ్డి, డా.హరిత,ఎం వెంకటరెడ్డి, కె శివరాణి, గంజి శ్రీనివాస్, శ్రీనివా సచారి తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేథాశక్తి పెంపొందుతుంది



**ప్రజా దీవెన, సూర్యాపేట టౌన్:** చెస్ పోటీలతో విద్యార్థుల్లో మే థాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్య క్ష, కార్యదర్శులు గండూరి కృపా కర్, ఎల్.సతీష్ కుమార్ అన్నా రు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -13,17 విభాగంలో బాల,బాలికలకు నిర్వహించిన చెస్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్, షీల్డ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు కాశీం రాజీవ్ కొండా నర్సింహా రావు, అమర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దిని శివాలయం వద్ద భక్తులకు మంచినీటిని అందజేసిన వార్డు మెంబర్లు



**ప్రజా దీవెన నాంపల్లి:** మండలంలోని చినరాయిని కొండ పర్వత శిఖరం పై స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ మహిషాసుర మర్దిని శివాలయం లో తొలి ఏకాదశి సందర్భంగా అమ్మవారి ని దర్శించుకొని తమ కోరికలు తీర్చుకోవడానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు మంచినీటి దప్పికను తీర్చడానికి కొండ కింది భాగంలో చిట్టెంపాడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గడ్డం మధు, కోరే ప్రేమలీల సత్యనారాయణ దంపతులు, బుషిపాక లక్ష్మయ్య ప్రమీల దంపతులు, బోయపల్లి యాదమ్మ సైదులు దంపతులు, పరిశుద్ధమైన నీటిని పంపిణీ చేసి భక్తుల దప్పిక తీర్చారు. చిట్టెంపహాడ్ గ్రామపంచాయతీకి చెందిన వార్డ్ మెంబర్లు భక్తుల సౌకర్యం కోసం వారి దప్పికను తీర్చడానికి పరిశుభ్రమైన మంచినీటిని అందించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, టి యు డబ్ల్యూ జే-143 మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రెస్ యాదయ్య, టీయూడబ్ల్యూజే-143 నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రీషియన్ పెరుమాండ్ల వెంకటయ్య, గంటల వెంకటయ్య, కత్తెర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా మాయావ్యూహం

## ఇన్స్టాగ్రామ్‌లో నిరంతరం యాక్టివ్‌గా ఉండే టీనేజ్ అమ్మాయిలే టార్గెట్

**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఇ న్స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ.. బ్రాం డెడ్ బట్టలు, కాస్ట్లీ బైకులతో హ డావుడి చేస్తూ కనిపించే ఆ కు ర్రా డిని చూసి ఎంతోమంది లైక్ కొ ట్టారు. కానీ, ఆ కలర్ ఫుల్ ప్రొఫై ల్ వెనుక ఉన్నది ఒక భయంకర మైన 'క్రిమినల్ మైండ్' అని ఎవ రూ ఊహించలేకపోయారు. బం జారాహిల్స్ పరిధిలో కలకలం రే పిన 'ఇన్స్టాగ్రామ్ ట్రాపర్' పవన్ అలియాస్ తరుణ్ క్రైమ్ స్టోరీ ఇ ప్పుడు సోషల్ మీడియాలో హా ట్ టాపిక్ అయింది. ఫ్రెండ్ షిప్ వలతో తీపి మాటల తో మొదట పరిచయం పెంచుకో వడం, మైండ్ గేమ్ తో కొద్ది రోజు ల్లోనే మెరుపు వేగంతో వాళ్ల న మ్మకాన్ని సొంతం చేసుకోవడం, మాయమాటలతో ఆపై లవ్, అ ఫైర్స్ పేరుతో ట్రాప్ చేయడం.ఈ క్రమంలోనే కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఇతనిపై రెండు పో క్సో (౧ూజూూ) కేసులు నమోద య్యాయి. ఒకే సమయంలో ఐ దుగురు యువతులతో అఫైర్స్ నడుపుతూ, మరో యువతిని పె ళ్లి కూడా చేసుకున్నాడంటే ఇతని మాయగాడితనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.



### రిచ్ కిడ్ షో.. అసలు స్కెచ్ వేరే!

పైకి కనిపించే షో ఆఫ్‌కి, ఇతను చేసే నేరాలకు అస్సలు సంబంధం లేదు. లగ్జరీ లైఫ్ అనుభవిం చడం కోసం చోరీలు, చైన్ స్నా చింగ్‌లకు పాల్పడటం ఇతనికి అలవాటు. ఒక ప్రముఖ 'రిచ్ కి డ్' క్రైమ్ తరహాలోనే పవన్ కూ డా తన లగ్జరీ స్టైల్ వెనుక ఇటు వంటి దొంగతనాలు, నేరాలను దాచిపెట్టాడు.పోక్సో కేసులు న మోదు కావడంతో గత మూడు నెలలుగా పోలీసుల కన్నుగప్పి ప రారీలో ఉన్నాడు పవన్. పోలీసు లు ఎంత గాలిస్తున్నా దొరక్కుం డా జాగ్రత్తపడ్డాడు. కానీ, ఎంత తెలివైన దొంగైనా ఏదో ఒక చిన్న ఆధారంతో దొరికిపోవాల్సిందే కదా అన్నట్లు తన ఫ్రెండ్ ఇన్స్టా గ్రామ్ ఖాతాలో షేర్ అయిన ఒకే ఒక్క పోస్ట్ పవన్‌ను బురిడీ కొ ట్టించింది. ఆ పోస్ట్ ఆధారంగా ప క్కా సమాచారంతో లొకేషన్ ట్రేస్ చేసిన బంజారాహిల్స్ పోలీసు లు నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని జైలుకు పంపించారు. ఇదిలా ఉండగా సోషల్ మీడి యాలో పరిచయం లేని వ్యక్తుల తో, ముఖ్యంగా కలర్ ఫుల్ ప్రొఫై ల్స్ చూసి మోసపో వద్దని, టీనేజ ర్లు మరియు తల్లి దండ్రులు ఎల్ల ప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌లో తీవ్ర విషాదం

## నలుగురు నీటిలో గల్లంతు, ముగ్గురి మృతదేహాలు వెలికి తీత

**ప్రజా దీవెన నిజామాబాద్:** శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ (SRSP) వద్ద హృదయవిదారక ఘటన చో టుచేసుకుంది. సరదాగా గడిపేం దుకు వచ్చి, ఊహించని రీతిలో నీటిలో దిగి నలుగురు వ్యక్తులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థ లానికి చేరుకున్న రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలు చే పట్టాయి. ఇప్పటివరకు ముగ్గురి మృతదేహాలను నీటి నుంచి బ యటకు తీశారు. మృతులను ని జామాబాద్‌కు చెందిన కలిమ్, నజవత్, అజీమ్‌గా అధికారులు గుర్తించారు.మరో వ్యక్తి ఆచూకీ ఇంకా లభించకపోవడంతో, అత ని కోసం నీటిలో గాలింపు చర్య లు ముమ్మరంగా కొనసాగుతు న్నాయి. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదఛాయ లు అలముకున్నాయి.

# శేషరాజు బిక్షమయ్య సేవలు చిరస్మరణీయం

## నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి



**ప్రజా దీవెన నాంపల్లి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ నాయకులు శాలివాన కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు నిడమనూరు పట్టణ అభివృద్ధికి ఎనలేని సేవలందించిన శేషరాజు బిక్షమయ్య సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున అనారోగ్యంతో మరణించిన శేషరాజు బిక్షమయ్య కుటుంబాన్ని శనివారం రోజు న ఆయన సందర్శించి బిక్షమయ్య చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు కుమారు లు శ్రీనివాస్ లక్ష్మీ నరేష్ లను ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు అనంతరం మాట్లాడుతూ బిక్షమయ్య రాజకీయ చైతన్యశీ కలిగి ఉండేవారని రాజకీయ సేవ ద్వారానే ప్రజలను అభివృద్ధి చేయవచ్చునని విద్యార్థులకు సంఘాల నాయకులకు సూచన లు చేసేవారని ఆయన అన్నారు తమ కుమారులను విద్యారంగంలో వ్యాపార రంగంలో మంచి పేరు కల్పించారనీ ఈరోజు రాజకీయ రంగంలో పట్టణం సర్పంచిగా సేవలందించి పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారని అన్నారు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రజలకు పార్టీకి సేవలు అందించాలని ఆయన కుటుంబ సభ్యులను కోరారు బిక్షమయ్య నిడమనూరు పట్టణ సర్పంచ్ గా సేవలందించాలని చిరకాల కోరిక ఉండేదని గత డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో తన కోడలు శేషరాజు సంధ్య శ్రీనివాసు ను అఖండ మెజార్టీ తో గెలిపించుకొని తన కోరిక ను తీర్చుకున్నాడని అందుకు పట్టణ ప్రజలు అఖండ విజయాన్ని అందించారని ఆయన జ్ఞాపకాలను చేశారు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తో స్నేహంగా ఉండి మండల అభివృద్ధికి కృషి చేశాడని అన్నారు కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ పట్టణ అభివృద్ధి కమిటీ మెంబర్ బొడ్డుపల్లి కాశయ్య హాలియా మండల యాదవ సంఘం నాయకులు శంకర్ యాదవ్ శాలివాహన కుమ్మర సంఘం జిల్లా నాయకులు మాచర్ల దాసు శేషరాజు దాసు బొడ్డుపల్లి రాజేష్, మల్లీ కంటి రాజశేఖర్ బొడ్డుపల్లి కిరణ్ భాను ప్రకాష్ నిమ్మనగోటి శ్రీకాంత్ చిట్టి మల్ల కోటయ్య శాలివాహన కుమ్మర సంఘం మహిళా నాయకులు తిరుమల పద్మ కామిశెట్టి విజయలక్ష్మి బొడ్డుపల్లి మమత, చిట్టి మల్ల అంబిక తదితరులు పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# ఆగస్టు 17 నుంచి అసెంబ్లీ..

## వారం రోజులపాటు నిర్వహించే అవకాశం

హైదరాబాద్, జూలై 26 : రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టు 17 నుంచి ప్రారంభించే అవకాశం ఉ న్నది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటి వరకు సమావేశాలు జరుగలేదు. సాధారణంగా సమావేశానికి, సమావేశానికి మధ్య ఆరు నెలలు మించవద్దు. ఈ లెక్కన సెప్టెంబర్‌లోపు శాసనసభ సమావేశాలు జరుగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టులో కనీసం వారం రోజులపాటు శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 17 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూతురు పెండ్లి ఆగస్టు 20న లండన్‌లో జరుగనున్నది. దీంతో ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లండన్ వెళ్లే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో 17న మొదలుపెట్టి మూడు రోజుల్లోనే ముగిస్తారా? లేక ఆగస్టు 24 నుంచి మొదలుపెడ్తారా? అనేది చూడాలి.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆదివారం కొన్ని జాతీయ మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఆగస్టులో శాసనసభ సమావేశాలు పెడ్తామని, ఈ సమావేశాల్లో.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీచేసే వారి కనీస వయోపరిమితిని 25 ఏండ్ల నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో మరికొన్ని తీర్మానాలు, బిల్లులు పెట్టే అవకాశం ఉ న్నది. శాసనసభ, శాసనమండలిలో ఆధునీకరించిన భవన సముదాయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఇటీవల శాసనసభకు వచ్చిన రేవంత్‌రెడ్డి.. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ సహా మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

# డ్రగ్స్ మత్తులో పోలీసులపైకి కారుతో దూసుకెళ్లిన యువకుడు..

## హత్యాయత్నం కేసు నమోదు..

**హైదరాబాద్:** డ్రగ్స్ మత్తులో ఉన్న ఓ యువకుడు తనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైకే కారుతో దూసుకెళ్లిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. ఈ ఘటనలో ఓ హెడ్ కానిస్టేబుల్ కాలుకు తీవ్ర గాయాలు కాగా, ఇన్‌స్పెక్టర్‌తో పాటు మరో కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడు సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం కేసులు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. అబిడ్స్ ప్రాంతంలో డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు జరుగుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఆయన ఉ న్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అబిడ్స్ పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో నిన్న (ఆదివారం) మధ్యాహ్నం ఓ కారు అబిడ్స్‌లోని పాయల్ ఫుట్‌వేర్ సమీపానికి చేరుకుంది. కారులోని వ్యక్తికి మరో వ్యక్తి వచ్చి అనుమానాస్పద ప్యాకెట్ అందజేయగా, అక్కడే మాటువేసిన పోలీసులు ప్యాకెట్ ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారులో ఉన్న నిందితుడిని బయటకు దిగాలని ఆదేశించారు. అయితే కారు పక్కకు తీస్తున్నట్లు నటించిన నిందితుడు ఒక్కసారిగా రివర్స్‌లో వేగంగా నడిపాడు. ఈ సమయంలో అడ్డుకునేందుకు ప్రయత్నించిన హెడ్ కానిస్టేబుల్ మహేందర్ కాలు మీదుగా కారును ఎక్కించడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌తో పాటు మరో కానిస్టేబుల్‌కు కూడా గాయాలయ్యాయి. నిందితుడు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించగా, ఇన్‌స్పెక్టర్ తన బృందంతో కలిసి వెంటాడారు. అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో కారును అడ్డుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హుస్సేనీ ఆలం ప్రాంతానికి చెందిన సైఫ్‌గా పోలీసులు గుర్తించారు. మరోవైపు, కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌ను వెంటనే సోమాజిగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ కాలును పరీక్షించిన వైద్యులు విరిగినట్లు నిర్ధారించి చికిత్స అందిస్తున్నారు. మహేందర్ ఫిర్యాదు మేరకు నిందితుడు సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం సైఫ్‌ను అదుపులోకి తీసుకుని డ్రగ్స్ వ్యవహారంతో పాటు ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# మూడో టీ20 కూడా మనదే

## జింబాబ్వేపై టీమిండియా క్లీన్ స్వీప్




జింబాబ్వే పర్యటనలో యువకులతో కూడిన భారత జట్టు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఆదివారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఆఖరిదైన మూడో టీ20లో టీమిండియా 35 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (81) ఆకాశమే హద్దుగా చెలరేగగా, బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ (3/29) తన పేస్‌తో ప్రత్యర్థిని కట్టడి చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (2) విఫలమైనా, మరో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 81 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు.

అతనికి ఇషాన్ కిషన్ (29), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (27) నుంచి మంచి సహకారం లభించింది. చివర్లో రింకూ సింగ్ (14 బంతుల్లో 25) తనదైన శైలిలో మెరుపులు మెరిపించడంతో భారత్ భారీ స్కోరును నమోదు చేసింది. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 193 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. భారత బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ బెన్నెట్‌ను తొలి బంతికే మయాంక్ యాదవ్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత యశ్ ఠాకూర్ ఒకే ఓవర్లో డియాన్ మైయర్స్ (19), కెప్టెన్ సికిందర్ రజా (0)లను ఔట్ చేసి జింబాబ్వేను కోలుకోలేని దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, రియాన్ బర్ల్ (43 బంతుల్లో 54 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి వెస్లీ మధెవెరే (28) కాసేపు సహకరించినా, అది ఓటమి అంతరాన్ని తగ్గించడానికే సరిపోయింది. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ మూడు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించాడు. యశ్ ఠాకూర్ రెండు వికెట్లు తీయగా, అశోక్ శర్మ, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు.




## ఇది నిజంగా కల నెరవేరిన క్షణం: వైభవ్ సూర్యవంశీ

జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు అందుకోవడం నిజంగా కల నెరవేరిన క్షణం అని భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సిరీస్ తనకు ఎంతో ప్రత్యేకం అని, తొలిసారి ఈ రెండు అవార్డులను ఒకేసారి గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని సిరీస్ ముగింపు అనంతరం వ్యాఖ్యానించాడు. తన విజయం వెనుక కెప్టెన్, కోచ్‌ల మద్దతు ఎంతగానో ఉందని, వారు తనపై ఉంచిన నమ్మకమే స్వేచ్ఛగా ఆడేందుకు దోహదపడిందని అన్నాడు. ఈ పర్యటనలో తన సన్నద్ధత గురించి వైభవ్ మాట్లాడుతూ, "హరారేకు వచ్చిన తర్వాత రెండు, మూడు రోజుల పాటు మా ప్రిపరేషన్ చాలా బాగా జరిగింది. గతంలో నేను అండర్-19 ప్రపంచకప్ కూడా ఇక్కడే ఆడాను. కాబట్టి ఈ వేదికలో ఆడటాన్ని నేను చాలా ఆస్వాదిస్తాను" అని తెలిపాడు. జట్టులోని ప్రతి ఒక్కరూ తనకు అండగా నిలిచారని, వారి ప్రోత్సాహం వల్లే తాను మెరుగైన ప్రదర్శన చేయగలిగానని సూర్యవంశీ వివరించాడు. తన దూకుడైన ఆటతీరు గురించి మాట్లాడుతూ, "టీ20 క్రికెట్‌లో నా ఆటతీరు ఎలా ఉంటుందో, ఈ సిరీస్‌లోనూ అదే ప్రదర్శించాను. జట్టు కోసం నా సహజమైన ఆటను ఆడటానికి ప్రయత్నించాను. మూడు మ్యాచ్‌లలోనూ జట్టుకు మంచి ఆరంభాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో బరిలోకి దిగాను" అని వైభవ్ తన బ్యాటింగ్ శైలి గురించి చెప్పాడు. "ఒకసారి మంచి ఆరంభం లభించిన తర్వాత, దానిని భారీ ఇన్నింగ్స్‌గా మలచాలనేది నా ఆలోచన. ప్రాక్టీస్ సెషన్స్‌లో నేను ఏ షాట్లు అయితే సాధన చేస్తానో, అవే షాట్లను మ్యాచ్‌లోనూ అమలు చేయడానికి ప్రయత్నిస్తాను" అని తన సక్సెస్ మంత్రాన్ని పంచుకున్నాడు. ఆదివారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన చివరిదైన మూడో టీ20లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 49 బంతుల్లోనే 81 పరుగులు సాధించి భారత జట్టు భారీ స్కోరుకు పునాది వేశాడు. దాంతో భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో జింబాబ్వే జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. దీంతో టీమిండియా 35 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్ ద్వారా వైభవ్ తన తొలి రెండు టీ20 అంతర్జాతీయ అర్థ సెంచరీలు నమోదు చేసి, భవిష్యత్ స్టార్ గా తననను తాను నిరూపించుకున్నాడు.

## వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు రజతం

### స్నాచ్‌లో రిషికాంత రికార్డు

స్కాట్లాండ్ లోని గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ పతకాల ఖాతాలో మరో పతకం చేరింది. ఆదివారం జరిగిన పురుషుల 60 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో, భారత లిఫ్టర్ రిషికాంత సింగ్ చనమ్‌బామ్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. స్నాచ్ విభాగంలో సరికొత్త గేమ్స్ రికార్డు సృష్టించినప్పటికీ, ఓవరాల్‌గా రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ పోటీల్లో నాలుగో రోజు భారత్‌కు ఇదే తొలి పతకం. ఈ పోటీలో రిషికాంత స్నాచ్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. తొలి ప్రయత్నంలో 116 కేజీలు, రెండో ప్రయత్నంలో 119 కేజీలు ఎత్తిన అతను, మూడో ప్రయత్నంలో ఏకంగా 121 కేజీల బరువును విజయవంతంగా ఎత్తాడు. ఈ లిఫ్ట్‌తో స్నాచ్ విభాగంలో సరికొత్త కామన్వెల్త్ గేమ్స్ రికార్డును తన పేరిట లిఖించుకుని అగ్రస్థానంలో నిలిచాడు. అయితే, క్లీన్ అండ్ జర్క్ విభాగంలో పోటీ తీవ్రంగా మారింది. తొలి ప్రయత్నంలో 143 కేజీలు ఎత్తి పతక రేసులో ముందంజలో ఉన్న రిషికాంత, స్వర్ణం లక్ష్యంగా రెండో ప్రయత్నంలో 148 కేజీలు, మూడో ప్రయత్నంలో 151 కేజీలు ఎత్తడంలో విఫలమయ్యాడు. చివరి ప్రయత్నంలో బరువును భుజాల పైకి తెచ్చినప్పటికీ, జర్క్‌ను పూర్తి చేయలేకపోవడంతో మొత్తం 264 కేజీల బరువుతో తన ప్రస్థానాన్ని ముగించాడు. ఇదే అదునుగా భావించిన మలేషియా లిఫ్టర్ బిన్ కస్దాన్ మహ్మద్ అనీక్, క్లీన్ అండ్ జర్క్‌లో అద్భుతంగా రాణించి మొత్తం 273 కేజీలతో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది కూడా ఓవరాల్‌గా కొత్త కామన్వెల్త్ గేమ్స్ రికార్డు కావడం విశేషం. కెన్యాకు చెందిన జాషువా అముంగా బోయా 260 కేజీలతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. స్వర్ణ పతకాన్ని త్రుటిలో చేజార్చుకున్నప్పటికీ, రిషికాంత తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు.

## కెనడాలో భారత కీర్తి పతాక..


### వరల్డ్ జూనియర్ స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి ఇండియన్‌గా అనహత్



భారత యువ స్క్వాష్ సంచలనం అనహత్ సింగ్ చరిత్ర సృష్టించింది. వరల్డ్ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి, ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డులకెక్కింది. కెనడాలోని నియాగరా-ఆన్-ది-లేక్‌లో శనివారం జరిగిన మహిళల ఫైనల్‌లో ఆమె ఈ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. టాప్ సీడ్, వరల్డ్ నంబర్ 20 అయిన అనహత్, ఫైనల్‌లో ఈజిప్టుకు చెందిన రెండో సీడ్ రుఖయ్యా సలేంను 11-3, 11-7, 11-9 తేడాతో వరుస గేముల్లో ఓడించింది. గత ఏడాది ఇదే టోర్నీలో కాంస్య పతకంతో సరిపెట్టుకున్న అనహత్, ఈసారి అద్భుత ప్రదర్శనతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో 15 ఏళ్లుగా ఈ టోర్నీలో కొనసాగుతున్న ఈజిప్టు క్రీడాకారుణుల ఆధిపత్యానికి అనహత్ తెరదించింది. 2010 తర్వాత ఈ టైటిల్ గెలిచిన తొలి నాన్-ఈజిప్షియన్ ప్లేయర్‌గా కూడా ఆమె నిలిచింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఈజిప్టుకే చెందిన బార్బ్ సమీహ్‌ను ఓడించిన అనహత్, 21 ఏళ్ల తర్వాత ఈ టోర్నీ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయురాలిగా నిలిచింది. "ఫైనల్‌కు చేరడం నా తల్లిదండ్రులకు, కోచ్‌లకు చాలా ఆనందాన్నిచ్చింది. కానీ టోర్నమెంట్ ఇంకా ముగియలేదు" అని సెమీస్ అనంతరం ఆమె వ్యాఖ్యానించింది. చెప్పినట్టుగానే ఫైనల్లోనూ గెలిచి తన కెరీర్‌లోనే అతిపెద్ద టైటిల్‌ను సొంతం చేసుకుంది.

# గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

## మీరాబాయి చాను చారిత్రాత్మక 'గోల్డెన్ హ్యాట్రిక్'



- వరుసగా మూడో కామన్వెల్త్ గేమ్స్‌లోనూ మీరాబాయి చానుకు స్వర్ణం
- స్నాచ్ విభాగంలో సరికొత్త గేమ్స్, కామన్వెల్త్ రికార్డుల నమోదు
- పురుషుల 60 కేజీల విభాగంలో రిషికాంత సింగ్‌కు రజత పతకం
- రిషికాంత సైతం స్నాచ్‌లో కామన్వెల్త్ గేమ్స్ రికార్డు నమోదు
- గ్లాస్గో క్రీడల్లో వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు ఘనమైన ఆరంభం

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత క్రీడాకారులు తమ సత్తాను ఘనంగా చాటుకున్నారు. భారత వెయిట్‌లిఫ్టింగ్ చరిత్రలో మరో స్వర్ణాధ్యాయాన్ని లిఖిస్తూ స్టార్ లిఫ్టర్, ఒలింపిక్ పతక విజేత మీరాబాయి చాను మహిళల 48 కేజీల విభాగంలో పసిడి పతకాన్ని ముద్దాడింది. ఆదివారం జరిగిన ఈ పోటీలో అద్వితీయ ప్రదర్శన కనబరిచిన ఆమె, వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం గెలిచి చారిత్రాత్మక హ్యాట్రిక్ పూర్తి చేసింది. ఈ క్రమంలో సరికొత్త గేమ్స్, కామన్వెల్త్ రికార్డులను సైతం బద్దలు కొట్టింది. టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత అయిన మీరాబాయి, ఈ పోటీలో ఆరంభంలో కాస్త తడబడింది. స్నాచ్ విభాగంలో 82 కేజీల బరువును తొలి ప్రయత్నంలో విఫలమైనప్పటికీ, రెండో ప్రయత్నంలో దానిని విజయవంతంగా ఎత్తింది. ఇక మూడో ప్రయత్నంలో ఏకంగా 85 కేజీల బరువును అవలీలగా ఎత్తి, సరికొత్త గేమ్స్, కామన్వెల్త్ రికార్డును తన పేరిట లిఖించుకుంది. దీంతో క్లీన్ అండ్ జర్క్ విభాగానికి ముందే ప్రత్యర్థులపై 8 కిలోల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. ఆ తర్వాత క్లీన్ అండ్ జర్క్‌లోనూ తొలి ప్రయత్నంలో విఫలమైనా, ఛాంపియన్‌కు తగ్గ రీతిలో పుంజుకుని రెండో ప్రయత్నంలో 105 కేజీల బరువును ఎత్తి స్వర్ణ పతకాన్ని ఖాయం చేసుకుంది. 2018 గోల్డ్ కోస్ట్, 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ క్రీడల తర్వాత మీరాబాయికి ఇది వరుసగా మూడో కామన్వెల్త్ స్వర్ణం కావడం విశేషం. అంతకుముందు, పురుషుల 60 కేజీల విభాగంలో రిషికాంత సింగ్ చనమ్‌బమ్ అద్భుత ప్రదర్శనతో రజత పతకం గెలిచి ఈ క్రీడల్లో భారత్ పతకాల ఖాతాను తెరిచాడు. రిషికాంత స్నాచ్ విభాగంలో 121 కేజీల బరువును ఎత్తి గతంలో ఉన్న 120 కేజీల కామన్వెల్త్ గేమ్స్ రికార్డును అధిగమించాడు. అనంతరం క్లీన్ అండ్ జర్క్‌లో 143 కేజీలు ఎత్తడంతో, మొత్తంగా 264 కేజీలతో వెండి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఈవెంట్‌లో మలేషియాకు చెందిన బిన్ కస్దాన్ మహ్మద్ అనిక్ (273 కేజీలు) స్వర్ణం గెలుచుకోగా, కెన్యాకు చెందిన జాషువా అముంగా (260 కేజీలు) కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు.

# అయోధ్యలో రామాయణం స్పెషల్ ఈవెంట్!




భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్-ఇండియా ప్రాజెక్టలలో -రామాయణం- ముందు వరుసలో ఉంది. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పౌరాణిక చిత్రంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతోంది. తాజాగా యూనిట్ ప్రచారంలో భాగంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమా మొదటి భాగం విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్లను అత్యంత వైభవంగా ప్లాన్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య నగరంలో భారీ స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రామ భక్తికి, పవిత్రతకు ప్రతీక అయిన అయోధ్య గడ్డపై చిత్ర వేడుకను నిర్వహించడం ద్వారా సినిమాపై అంచనాలను మరింత తారాస్థాయికి చేర్చవచ్చని బృందం యోచిస్తున్నట్లు సమాచారం. భారతీయ సాంస్కృతిక విలువలను, ఇతిహాస సారాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ప్రాజెక్ట్‌కు అయోధ్య వేదిక కావడం సముచితంగా ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. శ్రీరాముడి జన్మస్థలమైన పవిత్ర భూమిపై చిత్ర యూనిట్, నూతన తారలతో కలిసి అడుగుపెట్టడం ప్రేక్షకుల్లో భావోద్వేగాలను కట్టలు తెంచుకునేలా చేస్తుందనడంలో సందేహం లేదు. సినిమాకు సంబంధించిన ఓ భారీ ఈవెంట్ ను సరిగ్గా రిలీజ్ కుముందు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా, సీతాదేవిగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటిస్తున్నారు. ఇంకా ఎంతో మంది స్టార్లు గొప్ప చిత్రంలో భాగమవుతున్నారు. ఇలా దిగ్గజ నటులందరూ ఒకే వేదికపై అయోధ్యలో ప్రత్యక్షమైతే ఆ దృశ్యం అభిమానులకు కన్నుల పండువగా మారుతుంది. పాన్-ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయాలని చూస్తున్న చిత్రానికి ఈ తరహా ఆధ్యాత్మిక ప్రమోషన్లు గట్టి పునాది వేస్తాయని చెప్పొచ్చు. అయితే ఈ స్పెషల్ ఈవెంట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది.

# అవికా ఒక్క పోస్ట్.. సోషల్ మీడియాలో భారీ డిస్కషన్!

ఒకప్పుడు కొత్త సినిమా అనౌన్స్ చేయాలన్నా, కెరీర్‌లో కీలక నిర్ణయం చెప్పాలన్నా సెలబ్రిటీలు ప్రెస్ మీట్ లేదా ప్రెస్ నోట్ లనే ఆశ్రయించేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒక ఎమోషనల్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్, ఒక చిన్న వీడియో లేదా కొన్ని లైన్ల మెసేజ్ చాలు.. ఫ్యాన్స్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా అంతా దాని వెనుక అర్థాలు వెతకడం ప్రారంభిస్తోంది. తాజాగా యంగ్ హీరోయిన్ అవికా గోర్ చేసిన పోస్ట్ కూడా ఇదే పరిస్థితిని సృష్టించింది. ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేకుండానే ఆమె తర్వాతి కెరీర్ స్టెప్ ఏంటనే అంశంపై పెద్ద ఎత్తున డిస్కషన్ మొదలైంది. అవికా మళ్లీ సీరియల్స్ లో నటించడానికి రెడీ అవుతుందని హింట్ ఇచ్చే విధంగా ఆ పోస్ట్ ఉండటంతో అది సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇది కేవలం ఒక హీరోయిన్ గురించి మాత్రమే కాదు. ప్రస్తుతం సెలబ్రిటీ కమ్యూనికేషన్ విధానం ఎలా మారిందో చెప్పే ఉదాహరణగా కూడా చూడొచ్చు. ఆసక్తిని పెంచేలా హింట్స్ ఇవ్వడం, ఫ్యాన్స్ లో ఊహాగానాలకు అవకాశం కల్పించడం, ఆ తర్వాత సరైన టైమ్ లో అసలు అనౌన్స్‌మెంట్ చేయడం ఇప్పుడు చాలామంది ఫాలో అవుతున్న స్ట్రాటజీ ప్లాన్ గా మారింది. దీంతో అదనపు ప్రచారం కోసంప్రత్యేకంగా ఖర్చు చేయకుండానే సహజంగానే భారీ బజ్ క్రియేట్ అవుతోంది. ఈ పరిణామం మరోసారి హీరోయిన్ల కెరీర్ లైఫ్‌స్పాన్‌పై కూడా చర్చకు దారితీసింది. హీరోలకు దశాబ్దాల పాటు అవకాశాలు కొనసాగడం సాధారణమైతే, హీరోయిన్ల విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటుంది. కొత్త హీరోయిన్ల రాక, మార్కెట్ ధోరణులు, పాత్రల పరిమితి, పర్సనల్ లైఫ్ లో వచ్చే మార్పులు వంటి అనేక అంశాలు వారి కెరీర్‌పై ప్రభావం చూపుతుంటాయి. అందుకే చాలా మంది హీరోయిన్లు ఒకే వేదికకు పరిమితం కాకుండా సినిమా, టెలివిజన్, ఓటీటీ, డిజిటల్ కంటెంట్‌ల మధ్య సమతుల్యతను ఎంచుకుంటున్నారు.





# జాన్వీ కపూర్ మళ్లీ అతడికి టచ్ లో!

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీ కపూర్ ప్రయాణంలో ఎలా సాగుతుందన్నది చెప్పాల్సి పనిలేదు. శ్రీదేశి భౌతికంగా ప్రేక్షకుల మధ్యలో లేకపోయినా? అభిమానుల గుండెల్లో మాత్రం ఎప్పటికీ నిలిచే ఉంటుంది. అదే ఇమేజ్ తో జాన్వీ ప్రయాణం బాలీవుడ్ సహా టాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతుంది. వెనుక నుంచి తండ్రి బోనీ కపూర్ ప్రోత్సాహం ఉండనే ఉంది. డాడ్ సూచనలు..సలహాలు పాటిస్తూ రెండు పరిశ్రమల్లోనూ మంచి అవకాశాలు అందుకుంటుంది. ఇప్పటికే యంగ్ టైగర్ ఎన్టీఆర్..మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లతో రొమాన్స్ చేసింది. తదుపరి హీరో ఎవరరా? అన్నది ఆసక్తికరంగా మారింది.

ఆ ఛాన్స్ టాలీవుడ్ లో ఏ హీరో అందుకుంటాడు? అన్న దానిపై రోజు చర్చ జరుగుతూనే ఉంది. ఆసంగతి పక్కన బెడితే తాజాగా జాన్వీ కపూర్ డెబ్యూ డైరెక్టర్ తో మరోసారి చేతులు కలపడానికి రెడీ అవుతున్నట్లు బాలీవుడ్ మీడియాలోప్రచారం మొదలైంది. -సైరత్- రీమేక్ ( ధడక్) చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన జాన్వీ కపూర్ అదే దర్శకుడు నాగరాజ్ మంజులేతో సినిమా కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన వార్తలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. జాన్వీ కపూర్ కెరీర్ పరంగా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న తరుణంలో నాగరాజ్ మంజులేతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. మరాఠీ సినిమా -సైరత్- ను బాలీవుడ్ లో రీమేక్ చేసింది శశాంక్ ఖైతాన్. -ధడక్- టైటిల్ తో రీమేక్ అయిన సినిమా జాన్వీకి మంచి పేరు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో నేరుగా సైరత్ దర్శకుడితోనే పని చేయడానికి జాన్వీ సిద్ధమవుతుండటం విశేషం. ఇటీవలే జాన్వీ -నాగరాజ్ మధ్య స్టోరీ డిస్కషన్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. అయితే ఇక్కడ మరో సందేహం కూడా వ్యక్తమవుతోంది.

# రామ్ చరణ్ కి సర్జరీ?

హీరోలు కోట్లు కోట్లు రెమ్యూనరేషన్ తీసుకుంటారని మాత్రమే అందరూ అనుకుంటారు. కానీ ఒక సినిమా కోసం వారు పడే కష్టం, ప్రాణాలకు తెగించి చేసే స్టంట్స్ వెనుక ఉన్న నొప్పి చాలా తక్కువ మందికే తెలుస్తుంది. రీసెంట్‌గా 'పెద్ది' సినిమాతో అలరించిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. ఆ షూటింగ్ సమయంలో తీవ్రంగా గాయపడ్డారు. నొప్పి ఎక్కువగా ఉండటంతో, డాక్టర్ల సూచన మేరకు ఆయనకు సోమవారం కోయంబత్తూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయనున్నారు. ఆ వివరాలు ఇలా వున్నాయి .. రామ్ చరణ్ సినిమా తీస్తున్నారంటే అందులో యాక్షన్ సీక్వెన్సెస్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' షూటింగ్ సమయంలో చరణ్‌కు ఏకంగా మూడు పెద్ద గాయాలయ్యాయట. కంటికి తగిలిన దెబ్బకు అప్పట్లోనే సర్జరీ చేయించుకున్నారు. కానీ చేతి మణికట్టుకు అయిన గాయాన్ని పెద్దగా పట్టించుకోకుండా, నొప్పి తగ్గుతుందేమో అని షూటింగ్ కంటిన్యూ చేశారు. ఇక ప్రమోషన్లలో కూడా చేతికి కట్టుతోనే కనిపిస్తూ సినిమా పూర్తి చేయడానికి ప్రాణం పెట్టారు. సినిమా పూర్తయ్యాక కూడా మణికట్టు నొప్పి తీవ్రమవ్వడంతో చరణ్ రీసెంట్‌గా డాక్టర్లను సంప్రదించారు. వారు పరిశీలించి కచ్చితంగా సర్జరీ అవసరమని సూచించారు. దీంతో కోయంబత్తూరులోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం చరణ్‌కు ఈ సర్జరీ నిర్వహించనున్నారు. ఇక ఆయన త్వరగా కోలుకోవాలని, మళ్లీ మునుపటి ఎనర్జీతో సెట్స్ లోకి అడుగుపెట్టాలని అభిమానులు, నెటిజన్లు దేవుడిని ప్రార్థిస్తున్నారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA